వ్యాపారదృష్టిలో

# కళ్యాణమండపాలు
# చిన్నబడ్జెట్ థియేటర్లు





MEMOR
338.512
NAR


కొట్రగడ్డ నరసయ్య

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

వ్యాపారదృష్ట్యా

# కళ్యాణ మండపాలు చిన్న బడ్జెట్ థియేటర్లు

313/30

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11405

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.
11405

రచన:

కాట్రగడ్డ నరసయ్య

తొలి ముద్రణ :
ఆగస్టు 1971.

338.512
NAR

వెల : రు. 1-00

★

ప్రచురణ :
నర్సయ్య ట్రస్టు,
మొగల్రాజపురం, విజయవాడ.

★

ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్డు, విజయవాడ-2.

ముద్రణ :
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు,
విజయవాడ-4.

# కరదీపిక

వ్యాపారసరళిలో ప్రజోపయోగకరమైన సంస్థలను స్థాపించికూడా ప్రజాసేవ చేయవచ్చు. ఎవరైనా ముందుకువచ్చి తగుమాత్రపు పెట్టుబడితో విజయవాడ, గుంటూరు, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, విజయనగరం, విశాఖపట్నం వంటి పట్టణాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ, కళ్యాణ మండపాలను నిర్మించినట్లయితే అన్ని తరగతులవారికీ అందుబాటులో వుండి యజమానులకు మంచి ఆదాయాన్ని సమకూరుస్తాయి. తమిళనాడులో ముఖ్యంగా మద్రాసులో, మైసూరురాష్ట్రం బెంగుళూరులో యిటువంటి సదుపాయాలు విరివిగా లభిస్తాయి.

మన పెళ్ళిళ్ళలో చాలా డబ్బు ఖర్చవటమేగాని, అతిథులుకాని, వధువువైపు కన్యాదాతలుకాని, సుఖంగా సంతోషంగా అందరితో కలసిమెలసి మాట్లాడుతూ వివాహ శుభవేడుకలనుచూసి ఆనందించటానికి అవకాశం వుండదు. పెళ్ళిపెద్దలు పెళ్ళి ఏర్పాట్లు చేయటంలోనే పాపం ఊపిరాడక శ్రమపడుతూ వుంటారు. కళ్యాణ మండపాల నిర్మాణం జరిగి అవి విరివిగా ప్రజల అందుబాటులోనికివస్తే కన్యాదాతలకు అధిక శ్రమ తప్పుతుంది.

కొద్ది పెట్టుబడులతో మంచి ఆదాయాన్ని చూపెట్టే ఈ కళ్యాణమండపాలు వివాహాది శుభకార్యాలకేగాక, సభలు సమావేశాలు, కళాప్రదర్శనలు, సంగీత కచ్చేరీలు, నాటక ప్రదర్శనలకుకూడా అనువుగా మల్చుకొనేందుకు వీలుగా వీటి నిర్మాణంలో కొన్ని సుళువులను, ఉపాయాలను రచయిత ఈ పుస్తకంలో సూచించారు. వ్యక్తులేగాక పురపాలక సంఘాలు, పంచాయతీలు, జిల్లా సమితివారు, ప్రభుత్వం, బ్యాంకులవారు ఈ విషయమై ఆలోచించి పెట్టుబడిరూపంలో ధనసహాయం అందించగలిగితే ప్రజాసేవకు ప్రజాసేవ, ఆదాయానికి ఆదాయమూ కలిగి రెండు విధాలుగా లాభిస్తుంది.

సాధారణంగా స్వంతయిళ్ళు, సత్రాలు, దేవాలయాలు, స్కూలుభవనాలు, అద్దె ఇళ్ళల్లో పెళ్ళిళ్లు జరుగుతూవుంటాయి. కులాలవారీగా కొన్ని ఏర్పాట్లు కొంతమందికే లభిస్తూవున్నాయి. అందరికీ సమాన ప్రాతిపదికమీద సదుపాయాలు లభించాలంటే ఒక నిర్ణీత పథకం ప్రకారం ఆంధ్రప్రదేశ్ అంతటా కళ్యాణమండపాల నిర్మాణం జరగాలి. వివాహాలు జరగని సమయంలో ఈ కళ్యాణమండపాలు నాటక ప్రదర్శనశాలలుగాకూడ పరివర్తన చెందుతాయి. జాతీయ భీమా కార్పొరేషన్ వారు కూడా యీ ప్రజోపయోగకరమైన మండపాల నిర్మాణానికి అప్పురూపంలో ధన సహాయం చేయవచ్చు. రకరకాల డిజైన్లు, ప్లానులతో యీ విషయమై యీచిన్నపుస్తకంలో రచయిత శాస్త్రీయమైన చర్చ జరిపారు. ఒక కొత్త ఆలోచనను యీ రచయిత యీ పుస్తకం ద్వారా ప్రజలముందు వుంచటం జరిగింది. ప్రజాహిత సంస్థలు దీని అవసరాన్ని గుర్తించి ముందంజ వేయగలవని అధికారులు శ్రద్ధతో యీ అంశాన్నిగూర్చి పరిశీలింపగలరని భావిస్తున్నాము. కొత్త కొత్త వ్యాపారాలుచేసి ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనాలనే సంకల్పంతో అడుగుపెట్టేవారికి ఈ చిన్న పుస్తకం ఒక కరదీపిక.

ఈ గ్రంథంలో మరొక కొత్త ఆలోచనకూడా మనముందు వుంచబడింది. చిన్న బడ్జెట్ థియేటర్ల నిర్మాణావశ్యకత గురించి విపులంగా చర్చించబడింది. ప్రేక్షకుల సంఖ్య పెరుగుతున్నది. విడుదలయే చిత్రాలసంఖ్యకూడా ఏడాదికి 75 దాటింది. కాని ఐదుకోట్ల మంది తెలుగువారికి చాలినన్ని థియేటర్లు లేవు. కనీసం ప్రతి 20వేల మంది జనాభాకి ఒక థియేటర్ వుండాలి. ఆ లెక్కన మనకు సుమారు 2 వేల థియేటర్లు కావాలి. కాని 900 థియేటర్లు మాత్రమే వున్నాయి మన రాష్ట్రంలో. చిత్ర పరిశ్రమ అభివృద్ధిని థియేటర్ల కొరత కృంగదీస్తుంది. కాబట్టి త్వరితగతిని సెమీ - పర్మనెంటు థియేటర్ల నిర్మాణం జరగాలి.

స్థానిక స్వపరిపాలనా సంస్థలకు, ప్రభుత్వానికి వినోదపు పన్నుద్వారా చాలా ఆదాయం లభిస్తున్నది. ఎంత చిన్న థియేటరైనా సాలుకు 10 వేలు తక్కువ గాకుండా జాతీయాదాయనికి వినోదపు పన్ను రూపేణా సమర్పిస్తున్నది. లక్ష రూపాయల వ్యయంతో నిర్మించగలిగే సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణానికి ప్రభుత్వం బ్యాంకులు జాతీయ భీమాసంస్థ ప్రోత్సహించినట్లయితే థియేటర్ల సంఖ్య పెరిగి పరిశ్రమ గట్టిపడుతుంది. దానితోపాటు స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఆదాయం పెరుగుతుంది. ఎలక్ట్రిసిటీ లైసెన్సింగుకు సంబంధించిన నియమాలను సడలించి ప్రభుత్వం చిత్తశుద్ధితో సహకరించినట్లయితే అది ఎన్ని బంగారు గుడ్లయినా పెడు తుంది. సినిమా పరిశ్రమ ఒక బంగారుగుడ్ల బాతు.

ఈ చిన్న బడ్జెట్ థియేటర్ల నిర్మాణావశ్యకతను నొక్కి చెబుతూ సినిమా హాలు నిర్మాణానికి అనుసరించవలసిన పద్ధతులను, వ్యవహార సరళిని చాలా చక్కగా యీ గ్రంథం విపులీకరించుతుంది. లక్ష రూపాయలతో సినిమాహాలు నిర్మాణం అనే విషయంపై రచయిత చెప్పిన విషయాలు అనుభవపూర్వకంగా శాస్త్రీయమైన దృష్టితో ఆలోచించి చెప్పినవి.

ఆంధ్రలో యితర పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు గనుక సినిమా పరిశ్రమ ఆ మేరకు పుంజుకుంది. దీనిపై తగిన శ్రద్ధాసక్తులు ప్రభుత్వం చూపక నిర్లక్ష్యం చేయటం జరుగుతోంది. ఈ సందర్భంలో చిత్రపరిశ్రమకు సంబంధించిన సాధక బాధకాలలో ఒకటైన థియేటర్ల కొరత అనే సమస్యను పరిష్కరించటానికి ఈ పుస్తకం ఒక మంచి ప్రయత్నం చేసింది. ఇందులోని సలహాలు వ్యాసరూపంలోనూ డిజైన్స్, ఎస్టిమేట్ల రూపంలో పొందుపరచబడాయి. కనుక కొత్తగా వ్యాపార రంగంలో ప్రవేశించ దలుచుకున్న వారికి రెండు సరికొత్త ఆలోచనలను ముందుంచబడ్డాయి. ఈ పుస్తకంలోని విషయాలు యీ ఆలోచనలకు తుది రూపమని ఎవరూ భావింపనవసరంలేదు. సమాలోచన సంప్రతింపులద్వారా వీటిని సరిదిద్దు కొనవచ్చు.


మొత్తానికి యీ చిన్న పుస్తకం వ్యాపారదక్షులు కాగోరువారికి కరదీపికగా వినియోగపడుతుందని నమ్ముతున్నాము.

— ప్రకాశకులు


# ప్రతి ఊళ్ళోను అభివృద్ధి కావలసిన కళా, కళ్యాణ మండపాలు

**ఈ** వ్యాసాలలో కళా, కళ్యాణ మండపాల ఆవశ్యకత, కళ్యాణ మండపాలవల్ల కలిగే వివిధ ప్రయోజనాలు, కళా మండపాలుగానూ, కళ్యాణ మండపాలుగానూ, పలు విధాలుగా ఉపయోగపడేలాగ మండపాలు నిర్మించడానికి తగిన ప్లాన్‌లు, నమూనాలు, లాభసాటిగా వాటిని నిర్మించడానికి అనేక సూచనలు, ఖర్చుల అంచనాలు మొదలైన అంశాలు వివరించబడ్డాయి. కళా, కళ్యాణ మండపాల నిర్మాణంపట్ల ఆసక్తి గలవారికి ఈ వివరాలు ఉపయోగపడగలవని ఆశిస్తున్నాము.

మద్రాసు, బెంగుళూరు నుండి ఏ పెళ్ళి శుభలేఖ వచ్చినా ఫలానా కళ్యాణ మండపములో వివాహము జరుగును అని వుంటుంది. ఈ కళ్యాణ మండపాల ధోరణి పరిశీలిస్తే ఇవన్నీ ఒక ఉద్యమ రూపంలోనూ, వ్యాపార దృష్టితోను నిర్మించినట్లు కన్పిస్తుంది. ఇవి ఒక విధముగా కమ్యూనిటీ సెంటర్‌లవలె ఏర్పాటు




కళ్యాణ మండపం


L
L
BATH
bride groom.
dias.
BATH
L
L
bride
80'0"X40'0" HALL
trusses
GROUND PLAN.
office
vestibule
5'0"
12'0"
12'0"
12'0"
12'0"
12'0"
12'0"
12'0"
12'0"
15'0"
10'0"
15'0"
12'0"

కళ్యాణ మండపం ప్లాను

చేస్తున్నారు. మామూలుగా పార్టీలకు, సభలకు, సంగీతసభలకు మాత్రమే గాక వివాహాది శుభకార్యములకు కూడా ఉపయోగపడేట్లు పెద్ద హాలుకు ఒక వైపున 2,3 గదులు (పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె వారికి) వంటశాల యేర్పాటు చేసి బాగా అభివృద్ధి లోనికి తీసుకొని వచ్చారు. 30 లక్షలమంది ప్రజలుగల మద్రాసు నగరంలో సుమారు 100 కు పైగా కళ్యాణ మండపములు వున్నవి. దక్షిణాదిలో ఇదొక ఉద్యమంగా తయారైంది. వివాహము కుటుంబానికి స్టేటస్ సింబల్‌లాగా (అంటే ఒక ఎగ్జిబిషన్ రూపంలో కుటుంబానికి ప్రచారం అందజేసే విధంగా) వైభవంగా జరిపించటానికి ఈ కళ్యాణ మండపాలు అవకాశం కలుగజేస్తున్నవి.


వెనకటి రోజులలో ఇటువంటి కళ్యాణమండపం అబిట్స్‌బర్రీలో ఒకటి మాత్రమే వుండేది. ఆ తరువాత దాశ్‌ప్రకాష్‌వారు ధర్మ ప్రకాష్‌పేరుతో కళ్యాణ మండపం నిర్మించి వివాహాది ఉత్సవములకు కావలసిన వస్తు సామగ్రి (బల్లలు, బెంచీలు, కుర్చీలు, వంట సామాగ్రి మొదలైనవి.) మైక్, అలంకరణ సామాగ్రి, లైటింగ్ మొదలగు హంగులు సమకూర్చి బహుళ ప్రచారము లోనికి వ్యాపార దృష్టితో కళ్యాణమండపం నిర్మించారు. అదే విధముగా వివిధ వర్ణ సంస్థలు, ఛారిటీస్ సంస్థలుకూడా పెక్కు కళ్యాణ మండపాలు నిర్మించాయి. ఉదాహరణకు గౌడ్ అసోసియేషన్‌వారి (టి. నగరులో) కళ్యాణమండపము : ఏ. వి. ఎమ్. ఛారిటీస్ వారి రాజేశ్వరి కళామందిరం మొదలయినవి. అంతేగాక పెద్ద పెద్ద భవనాలు మొదలైనవి కూడా మార్పులు గావించి కళ్యాణమండపాలకు యివ్వటము జరుగుతోంది. పెద్ద పెద్ద భవంతులు వున్నప్పుడు ఒక ప్రక్క 2,3 ఖాళీగదులు,వంటశాల యేర్పాటు చేసి, కళ్యాణమండపాలుగా మారుస్తున్నారు. ఈ విధముగా రోజు రోజుకీ కళ్యాణ మండపాలు కళకళలాడుతూ పెరిగిపోతున్నాయి. మధ్యతరగతి వారికికూడా అనుకూలముగా వుండే ఆకర్షణీయమైన మండపాలు బజారుకొకటి చొప్పున వెలిశాయి.

అంతేగాక కార్పొరేషన్‌వారు కూడా కొన్ని నిర్మించారు. ఈ కళ్యాణ మండపాలు అద్దెలు రోజుకి 400 రూపాయల నుండి 1200 రూపాయల వరకూ అద్దె తీసుకొనే కళ్యాణమండపాలుకూడా గలవు.

ఈ విధముగా ఆకర్షణతో కూడిన సదుపాయములు కలుగజేసి, కళ్యాణ మండపాలు బహుళ ప్రచారంలోనికి తీసుకొని వచ్చారు. ఏ స్థాయికి కావలసిన కళ్యాణమండపాలు ఆ స్థాయిలో దొరుకుతాయి. ఇటువంటి కళ్యాణమండపాల ఆవశ్యకత ఆంధ్రలో ఎంతయినా వుందని చెప్పక తప్పదు. ఆంధ్రప్రదేశ్‌లోని

ముఖ్య పట్టణాలలో కళ్యాణ మండపాలు సరిగా - కాదు - అసలు లేవనే చెప్పాలి. ఉన్నటువంటి పెద్ద పెద్ద హాల్స్‌లో అన్ని సౌకర్యములు లేవు. అంటే ఉదాహరణకు ఒకచోట హాలు లభ్యమయితే, షామియానాలు ఒకచోట, వంట సామాగ్రి ఒకచోట, బల్లలు కుర్చీలు ఒకచోట ఈ విధముగా వేరు వేరుచోట్లనుండి సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం చాలా కష్టతరం. అలాగాక యివ్వన్నీ ఒకేచోట లభ్యమయితే చక్కని సదుపాయం కలిగినట్లవుతుంది. ఆ విధముగా వున్నందున ఖర్చు అయినా సౌకర్యము వుండుటలేదు. కనుక కళ్యాణమండపాల ఆవశ్యకత వేరే ఇక చెప్ప నవసరంలేదు. మద్రాసులో ఈ విధమైన కళ్యాణమండపాల మీద పన్నుకూడా తగ్గించడం జరిగింది.

ఉపయోగంలోలేని పెద్ద పెద్ద భవంతులను మరియు ట్యుటోరియల్ కాలేజీలు, హాస్టల్స్, పాతహాస్టల్స్ ఎండాకాలంలో ఖాళీగా వున్నప్పుడు ఈ విధముగా



కళ్యాణ మండపంలోని లోపలి దృశ్యం.

కళ్యాణమండపాలుగా తయారుచేసి, వివాహాది ఉత్సవములకు సప్లయిచేసిన ఉపయోగ కరమగును. పెద్ద పెద్ద హాల్స్ వున్నప్పుడు దానికి ప్రక్కన 2 గదులుకూడా నిర్మించి అన్ని సౌకర్యములు, ఆకర్షణలు యేర్పాటు చేయాలి. స్థలాన్నిబట్టి అవసరమయిన ఏర్పాట్లు ఆరోగ్యకరమైన పద్ధతిలో ఏర్పాటు చేయవలెను. ఆ విధముగా చేసిననాడు

ఆంధ్రలోకూడా కళ్యాణమండపాలు అభివృద్ధిచెంది, చక్కని అనుకూల వాతావరణం యేర్పడుతుంది. కళ్యాణమండపాలకు అనుబంధ వృత్తిగా వంటవాళ్ళు, వడ్డనవాళ్ళు తయారవుతారు.

కళ్యాణమండపాలు నిర్మించాలనే కుతూహలంగలవారికి అనువుగా ఉపయోగపడే నిమిత్తం ఒక కళ్యాణమండపం నిర్మించడానికి సుమారు ఎంత ఖర్చు అయ్యేది తెలియజేసే ఎస్టిమేట్స్ యీ దిగువ నుదహరించుచున్నాము.

40 × 80 హాలు

| | | |
|---|---|---|
| ట్రస్సులు | .... | రు. 3,600 |
| పిల్లర్స్ (పునాదులు) | .... | రు. 3,000 |
| స్తంభములు | .... | రు. 3,800 |
| ఫ్లోరింగ్ | .... | రు. 3,600 |
| ఆస్బెస్టాస్ షీట్స్ | .... | రు. 6.000 |
| ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్ | .... | రు. 10,000 |
| కాంపౌండ్ వాల్ | .... | రు. 10,000 |
| కుర్చీలు, బల్లలు మొదలగునవి | .... | రు. 25,000 |
| డైనింగ్‌హాలు | .... | రు. 15,000 |
| అలంకరణ | .... | రు. 10,000 |
| ఇతరములు | .... | రు. 10,000 |

పై విధముగా సుమారు ఒక లక్ష రూపాయలతో కళ్యాణ మండపము నిర్మించవచ్చును. పై విధముగా అన్నీ ఒక్కసారే నిర్మించనవసరము లేదు. వివిధ దశలలో ఆదరణనుబట్టి, ఆదాయంబట్టి అభివృద్ధి చేయవచ్చు. కాళీస్థలమున్న పెద్ద పెద్ద భవనాలు కళ్యాణ మండపాలుగా 39 లేక 40 వేల ఖర్చుతో మార్చవచ్చు. డాబుగా దర్జాగా ఆడంబరాలకు తగిన స్థాయిలో మర్యాద, మన్ననలకు యీనాటి కళ్యాణమండపాలు చక్కటి వాతావరణం సమకూర్చగలగాలి అంటే యేర్పాట్లకు, హంగులకు వ్యయమయ్యే కాలాన్ని తగ్గించి వివాహ సందర్భములో విచ్చేసిన అతిథులను హృదయపూర్వకంగా స్వీకరించి వారితో సావకాశంగా మాట్లాడే అవకాశము గలుగజేసేటట్లుగా కళ్యాణమండపాలు వుండాలి. లేకపోతే ఎవరిగోల వారిదే లాగా, పెళ్ళిపందిరి తిరణాల మాదిరిగా మారిపోతుంది.

ఒకానొకప్పుడు పూర్తిగా అభివృద్ధిచెందని కాలంలో వివాహాలు దేవాలయాల్లో

కళ్యాణమండపాలు ఏర్పాటుచేసి, అక్కడ చేసేవారు. పూర్వము వివాహాలకు, ఉత్స వములకు అతిథులు అంత ఎక్కువగా వచ్చేవారు కాదు. కాని, రాను రాను అతిథుల సంఖ్య బాగా పెరిగింది. వచ్చినవారికి స్థలము చాలకపోవడము, కళ్యాణవేదిక, విశ్రాంతి అవకాశాలు, భోజనశాలలు మొదలైనవి సరిగా, అనుకూలముగా లేకపోతే సరిఅయిన ఫలితాలు రావు. అందువలన యివన్నీ గుర్తించి కళ్యాణ మండపాలు అనుకూల వాతావరణంతో నిర్మించిననాడు సరియైన ఫలితము రాగలదు. ఖర్చుకు తగిన ఫలితాలు రావాలి. ప్రతివారికి వివాహం ఆడంబరంగాను, తక్కువ ఖర్చుతోను చేయాలని వుంటుంది. అలా అనుకొనేవారికి, ఆ కోర్కె నెరవేరటానికి కళ్యాణ మండపాలు తోడ్పడాలి. ఆ విధముగా తోడ్పడిననాడు కళ్యాణమండపాలవల్ల పూర్తి ఫలితాన్ని పొందినట్లు కాగలదు.

ఈ కళ్యాణమండపాలు ఒకానొకప్పుడు సంస్థల ప్రచారానికి సహాయకారిగా వుండాలని నిర్మించేవారు. నలుగురు చేరే స్థలాలు (ప్లేసెస్ ఆఫ్ పబ్లిక్ రిసార్ట్స్)గా వుండడమేగాక, లలితకళల అభివృద్ధికికూడా ఈ విధమయిన కళ్యాణమండపాలు సహకరించగలవు. ఈ మధ్య చదువుతున్న వ్యాసాలనుబట్టి తగినన్ని కళామందిరాలు గాని, పెద్ద పెద్ద హాల్సుగాని లేక పోవుట వలన నృత్యం, సంగీతం, వగైరా లలిత కళలు మాత్రమేగాక, స్టేజీ నాటకములుకూడా పైకి రాలేకపోతున్నవని తెలుస్తోంది. కళ్యాణమండపాలు వెలసిననాడు ఈ కొరతకూడా తీరి, లలిత కళలు అభివృద్ధి చెందగల అవకాశము గలదు. పెద్ద భవనములు గలిగి సరిఅయిన ఆదాయం పొంద లేక పోతున్న వారు అద్దెకు తీసుకొనేవారి బాధలు పడలేనివారు పై రీతిగా కళ్యాణ మండపాలుగా మార్చిన, వారికి ఆదాయమేగాక ఇటు జనావళికి సౌకర్యము కలుగ జేసినట్లవుతుంది 30 లక్షలమంది గల మద్రాసులో 100 కు పైగా కళ్యాణమండ పాలు వున్నవి. ఆ దృష్టితో చూచినా ఉదాహరణకు విజయవాడలో కనీసం అన్ని సౌకర్యములు ఉన్న 10 కళ్యాణమండపాలన్నా వుండాలి. కానీ లేవు. ఒకవేళ వున్నా ప్రత్యేక కుల ప్రాతిపదికమీద వాటి వ్యవహారాలు సాగుతూ వుంటాయి. అటువంటి భేదాలలోకూడా అందరికీ వినియోగపడే మండపాలు ప్రతి పట్టణానికి ఎన్నో కావాలి.


వంట సామాగ్రి అద్దెకు తీసుకున్నవారి లెక్కలనుబట్టి, ఒక్క విజయవాడ లోనే ఏటా 500 పెళ్ళిళ్ళు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇవిగాక అనేక టీ పార్టీలు, ఉత్సవములు, సంగీత కచ్చేరీలు, నృత్య, నాటక ప్రదర్శనములు ఇంకా ఎన్నెన్నో

జరుగుతూ వుంటాయి. ఆ దృష్టితో చూచినా ఆంధ్రలోని ముఖ్య పట్టణాలలో కనీసము 10 కళ్యాణమండపాలు అవసరమనిపిస్తోంది. కనుక, అవసరాన్ని, ఆవశ్యకతను గుర్తించి ఈ కళ్యాణమండపాలు విరివిగా నిర్మించిననాడు అందరికీ ఉపయోగకర మవుతుంది.

మద్రాసు నుండి, బెంగుళూరు నుండి వచ్చే పెళ్ళి శుభలేఖల్లో కార్యక్రమం ఫలానా కళ్యాణ మండపంలో అని వుంటుంది. దానిని బట్టి ఆ ప్రాంతాల ప్రజలు కళ్యాణ మండపాలలో వివాహాది శుభ కార్యాలు జరుపుకోవడం ఎంతవైభవంగానైనా వీలుపడుతుందని గ్రహించారని మనకు తెలుస్తుంది. నిర్వాహకులుకూడా దానివల్ల వచ్చేలాభాన్ని కలిగే ప్రయోజనాన్ని వుభయ తారకంగా అన్నిప్రయోజనాల దృష్ట్యా గుర్తించారు. ఈ నాడు మన రాష్ట్రంలోకూడా ప్రతి వూళ్లోనూ కళ్యాణ మండపాలు అభివృద్ధి చేయడం ఎంతయినా అవసరం.

## ఈ నా టి ప రి స్థి తు లు

రాను రాను అతిథుల సంఖ్య పెరిగిపోతోంది. స్వంత ఇండ్లలో చేయాలంటే ఎంతో వ్యయ ప్రయాసలకు లోనుకావలసి వస్తోంది. అయినా సౌకర్యాలు వుండడము లేదు. వివాహాలు యీనాటి సంఘంలో ఒక స్టేటస్ సింబల్‌గా (అంటే కుటుంబానికి ప్రచారంగా) తయారయింది. డాబుగా, దర్జాగా ఆడంబరాలకు తగిన స్థాయిలో



కళ్యాణమండపం. కళామండపంగా కూడా సరిపోయే వేదిక. అలంకరణ తగ్గించి స్టేజీలాగా చేస్తే చాలు ఇంకా ఎంతో బాగా వుంటుంది.


మర్యాద మన్ననలకు సరిపడేటట్లు యీనాటి కళ్యాణ మండపాలు చక్కటి వాతావరణంతో సమకూర్చాలి.

అయితే కళ్యాణ మండపాలు అభివృద్ధి కాకపోతే గృహస్థు అతిథులను స్వీకరించి సావకాశంగా మాట్లాడే అవకాశాలు వుండక హంగులు ఏర్పాటులోనే, ఎవరిగోల వారిదేలాగా తయారయి, పెళ్ళిపందిరి తిరణాలలాగ మారిపోతుంది. ఖర్చులు తగ్గటంలేదు. కాని ఫలితం రావడములేదు.

గ్రామాలలో పెద్ద పెద్ద సావిళ్ళు, దొడ్లు వుంటాయి. అవన్నీ కళ్యాణ మండపాలుగా కొద్ది మార్పులుచేసి, వాడుకొనవచ్చును. అంతేకాక, పెళ్ళిళ్ళలో వినోద కార్యక్రమాలు పెరుగుతున్నాయి. అవికూడా సరియైన వాతావరణంలేక, అనుకొన్న ఫలితాలు రావడములేదు.

కళ్యాణ మండపాలకు కొన్ని ప్రత్యేకమయిన యేర్పాట్లు వుండాలి పెండ్లి వారికి విడుదులు, వంటశాల, భోజనశాల, కళ్యాణవేదిక వుండాలి.

దానికి అద్దెలు వసూలు చేసినా ఎవరూ బాధపడరు. హంగులు ఏర్పాటు




సీటింగు ఏర్పాట్లు, లైటింగు, ఫాన్సు అభివృద్ధి చెందిన తరువాత చేసుకున్న సీటింగు ఏర్పాట్లు వెంటనే చేయవచ్చును. తివాసీలపై కూర్చునే ఏర్పాట్లు స్త్రీలు ముఖ్యంగా అంతఇష్టం చూపటంలేదు.

చేయడానికి పడే కష్టం అంతా ఇంతా కాదు. వంట సామానులనుండి అన్నీ సమస్యలే. పెండ్లివారి ఆతిథ్యం సమస్యకు అంతులేదు. అందువలన ఇవన్నీ ఒకచోట దొరకటం ఎంతో అవసరం. ఆధునికంగా ఉండాలంటే కుర్చీలు, బల్లలు, వంటసామగ్రి, అలంకరణ, సౌకర్యానికి అవసరమయిన సామానులు అవన్నీ ఒకేచోట, యేర్పాటు చేయడములో సౌకర్యము చెప్పనక్కరలేదు. అందువలన కళ్యాణమండపాలు ప్రతి గ్రామంలోను ఎంతో అవసరం.


## కళ్యాణ మండపాలు - ఇతర ఉపయోగాలు :

కళ్యాణ మండపాలు కేవలము వివాహాలకేగాదు. మన పల్లెలలో నలుగురు కలిసేచోటు ముఖ్యంగా ఎవరయినా ప్రముఖులు వచ్చినపుడు ఎంతో అవసరము అవుతుంది. గ్రామ జీవితంలో ఎంతో అవసరంగా అగుపడుతోంది. వివాహాలకేగాక, సంగీత కచేరీలక్కు, నాటక ప్రదర్శనలకు మొదలైన ప్రదర్శనలకు,, నాట కార్యక్రమాలకు హాళ్ళు అవసరము పెరుగుతోంది. ఇలాంటివి ఎంతో ఉప యోగంగాను, ఆదాయాన్ని అందజేసేవిగాను ఉంటాయి.




మన పల్లెలలోను. ఇండ్లలో ఖాళీస్థలాలు ఇంటిముందర ఇలా ఉంటాయి.
అవి కళ్యాణమండపానికి అనుకూలమయ్యే వాస్తు సూత్రాలు స్వరూపం

కళ్యాణమండపాలు సంస్థల ప్రచారానికి కుటుంబాలకు పేరు ప్రతిష్టలు అందజేసేవిగాను, నలుగురికీ ఉపయోగ పడడంద్వారా ఆదాయాన్ని పొందుతూ సత్కార్యాలకు ఉపయోగపడేటట్లుగా మద్రాసు, బెంగుళూరులలో నిర్మించ బడు తున్నాయి. ఇవి ప్రభుత్వం యేర్పాటు చేసేకంటే ఈ దశలో ఆర్థిక స్తోమత కల వారు నిర్మించితే మేనేజిమెంటు దృష్టిలోను ముఖ్యంగా శ్రద్ధగా పరిసరాలను పరి




ఆరు బయలు కళ్యాణ మండపం (మధు గార్డెన్స్)

(1) మెయిన్ గేటు (2) విడిది (3) విడిది (4) కళ్యాణమండపం వేదిక (5) కూర్చొను స్థలము (6) భోజనశాల కాంటీనుకు త్రోవ (7) వంటశాల (8) భోజనశాల-ఫలహారశాల (9) మార్గములు (10) పొరుగునవున్న గార్డెన్సు.




ఆరుబయలు కళ్యాణ మండపానికి ప్లాను.

శుభ్రంగా ఉంచటానికి వీలవుతుంది. కళ్యాణ మండపాలు రంగస్థలంగా మార్చుకోవడం బహుతేలిక.


పల్లెలలో యీ నాడు వినోదం కావాల్సిన అవకాశాలు ఎంతో అవసరమవుతున్నాయి. ఆంధ్రదేశంలో వ్యవసాయం ముఖ్యవృత్తి కావటంతో గ్రామాలలో కొన్ని ఆధునిక యేర్పాట్లు ఎంతయినా అవసరం.

గ్రామాలలో ఇంటిముందు ఖాళీ స్థలము, ఇంట్లో పాకలు, సావిళ్ళు, ఇళ్లు వుండి మధ్యలో ఖాళీ వుంటుంది. ఈ పద్ధతిలో కళ్యాణమండపాలు అనండి, డ్రామా మండపాలు అనండి, ప్లాను మొదటి దశలో యేర్పాటు చేసుకొనవచ్చును. కళా మండపాలలో దొడ్లు, మొదలగు సౌకర్యాలు, విడుదులు, విడిది సదుపాయాలు బహు తేలికగా డ్రామా హాలుకి అవసరమయ్యే కళాకారుల లాడ్జింగు యేర్పాట్లు డైనింగు యేర్పాట్లును, ప్రేక్షకులకు కాంటీను యేర్పాట్లుగాను ఉపయోగించుకొనవచ్చును.

కుర్చీలు, బల్లలు, లైటింగ్ మొదలైనవి యేర్పాటు చేయటానికి భోజన వసతులు ఏర్పాటు చెయ్యటానికి ఎంతో వ్యయప్రయాసలకు లోనుకావల్సి వస్తోంది. ఎప్పుడైతే ఒక యేర్పాట్లు ఉంటాయో, దానికి అనుబంధించిన పనివారలు (వంటవారు, వడ్డనవారు) తయారవుతారు. దీనితోబాటు అనేక ప్లానులు. ఊహాచిత్రాలు ఇవ్వబడ్డాయి.

## నిర్మాణపు ఖర్చులు :


బహు కొద్ది మొత్తాలలో వివిధ దశలలో నిర్మించుకొనవచ్చును. అయితే కళ్యాణమండపాలలో సంవత్సరం సంవత్సరం దొడ్లు, స్నానాల గదులు, పరిశుభ్రత సమకూర్చే యేర్పాట్లు ఆకర్షణ పెంచుతూ ఉండాలి. పరిశుభ్రత పెంచితే ఆకర్షణ దానిలోనుండే వస్తుంది. ఇటువంటిదానికి ఇరవయివేలలో ఏర్పాటు చేయవచ్చును మామూలుగా పెండ్లిళ్ళలో అలంకరణకు, ఆకర్షణలకు, వేలకువేలు ఖర్చుకావడం ప్రముఖుల ఇండ్లలో వివాహాలు జరిగినపుడు చూస్తాము. అటువంటప్పుడు ముందుగా




భోజనశాలలో ఆధునిక పద్ధతులు క్రమేణా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇది అభివృద్ధి చెందిన భోజనశాల లేక కాంటీను

ప్లానువేసి, ఒక పర్మనెంటుగా కళ్యాణమండపము యేర్పాటుచేయించే సూచనను పరిశీలించడము ఎంతయినా అవసరం.

ఈనాటికీమద్రాసులో కళ్యాణమండపాలు ఒకహాలు30 × 60గాని,లేక40 × 80 గాని ఉండి, మిగతావి కొబ్బరిఆకులతో వుండడం మీరు చూస్తారు. అలా నిర్మాణం చేస్తే అటు ఆర్థికంగాను, ఇటు సౌకర్యంగాను ఉంటాయి. పట్టణాలలో కానీయండి, గ్రామాలలో కానీయండి, కొన్నిచోట్ల పాత భవంతులు, ఖాళీదొడ్లు, ఖాళీఇండ్లు వుంటాయి వాని ప్రక్కన ఒకహాలు నిర్మించి కళ్యాణమండపాలుగా మార్చుకొనవచ్చు. అదే డ్రామాహాలుగా అద్దెలు పొందవచ్చును. అందువలన అవసరమయిన కళ్యాణమండపాలు మోడల్‌లో నిర్మించితే ఎంతో ఉపయోగం, లాభదాయకం. అంతేకాదు ఫలానావారి సావిడిలో నాటకం అనే ప్రకటనలు తగ్గిపోగలవు ఇలాంటివి ప్రయోజనకరమైనవి. అవసరాలు తీర్చేవి, నిర్మించి వాటిద్వారా సంపాదన పద్ధతులను సర్వీసు పరిశ్రమలు అంటారు. ఆలాంటి రవాణా, హోటలు, సినిమాహాలు లాంటి సర్వీసు పరిశ్రమలలో కళ్యాణమండపాలుకూడా ఒకటిగా పేర్కొన వచ్చును. వివిధ అవసరాలకు ఉపయోగపడాలంటే 40 × 80 అడుగులు సైజులో చాలా అనువుగా వుంటుంది. అంతేకాదు, గ్రామాలలో యేదైనా దుస్సంఘటనలు (అగ్నిప్రమాదాలు, తుఫాను లాంటివి) జరిగినపుడు ఇలాంటివి ఎంతో సహాయకారిగా వుంటాయి. ఈ విషయం యీనాటి పరిస్థితులలో ఆలోచించి కార్యరూపంలో చేయాల్సిన విషయంగా వివరించడము అతిశయోక్తికాదు.



కళ్యాణమండపములో కళాప్రదర్శన



కళ్యాణ మండపం — 2వ ప్లాను ఎంత నిరాడంబరంగా ఉందో తెలుస్తుంది.

సినిమా హాల్సువారు తమ ప్రదర్శన ప్రక్కన ఈలాంటి హాల్సు నిర్మించి వారి మానేజిమెంటు సౌకర్యాలలో అదనపు ఆదాయాన్ని పొందవచ్చు.


# కళా, కళ్యాణ మండపాలు :

# వివిధ ప్రయోజనాలు

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంలో జరిగిన నాటకోత్సవాలలో ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాటక, నృత్య ప్రదర్శనలపై వినోదపు పన్ను ప్రభుత్వం రద్దుచేస్తుందని చెప్పారు. ప్రజలను వినోద పరచటానికి కొత్త టాలెంటు అభివృద్ధికి, లలిత కళల అభివృద్ధికి ఇలాంటి నిర్ణయం ఎంతో అవసరం.

అయితే దానికి అవసరమయిన కళామండపాలు నిర్మించటానికి ఆంధ్ర దేశంలో ప్రభుత్వ రంగంలో తప్ప వేరే అవకాశాలు ఏమి ఉన్నాయి అని పరిశీలించాలి.


మన పట్టణాలలో ప్రజలు సమావేశమవటానికి వీలయ్యే అవకాశాలు, అంటే అలాంటి సాంఘిక జీవితంలో అవసరమయ్యే సమావేశ స్థలాలు, ప్రోత్సహించే పద్ధతులు ఏపైనా అవలంబించారా అని పరిశీలించాలి.




పెద్ద హాస్టలు భవనం ప్లాను

ఎందువల్లనంటే ఆ పట్టణాలలో ఎన్నో కళ్యాణమండపాలు వచ్చాయి. ఎంతోమంది సంస్థలు, వ్యక్తులు కళ్యాణమండపాలు నిర్మించారు. అవి పేరు ప్రతిష్ఠలు తేవటముకాక ఏ ఉపయోగంలో లేని పెద్ద భవంతుల ప్రక్క ఒక హాలు 30 × 60 లేక 40 × 80 సైజులో హాలు నిర్మించి దానిని వివాహాల సీజనులో కళ్యాణ మండపంగాను, ఇతర రోజులలో కళామండపాలుగా వాడుకొంటున్నారు. మున్సిపాలిటీలు అలాంటి ప్రజోపయోగకరమైన సమావేశ స్థలాలను తాము నిర్మించనక్కర లేకుండా పన్నులు తగ్గించి ప్రోత్సహించుచున్నాయి.

అదేవిధంగా ఆంధ్రప్రభుత్వం యీ విషయాన్ని, పరిశీలించి, అన్ని మున్సిపాలిటీలకు సూచనలు జరిపి యీ కళ్యాణమండపాల నిర్మాణానికి దోహదం





కళ్యాణ మండపంగా మార్పుచేయబడిన ప్లాను

చెయ్యాలి. సత్రాల మాదిరిగానే ఇంటిపన్ను లేకుండా చేయకపోయినా చాలా కొద్దిగా విధించాలి.

ఆంధ్రప్రదేశ్‌లో కళ్యాణమండపాలు లేవు, కళామండపాలు లేవు. ఇతర రాష్ట్రములతో పోల్చుకుంటే మనం చాలా వెనుకబడి వున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో జమీందారులకు గానీ, లేక వెనుక పెద్ద కుటుంబాలకు చెందిన వారికిగాని భారీయెత్తున నిర్మింపబడిన పురాతన భవనాలు చాలా వున్నాయి. అవి ఏ విధంగానూ ఉపయోగించ లేకున్నాయి. పై సత్రాలు గత కాలంలో ప్రసిద్ధికెక్కి ఆ తర్వాత క్షీణించిపోయిన సంస్థలకు చెందిన భవనాలు చాలా నిరుపయోగంగా ఉన్నాయి. ఈ భవనాలను కళామండపాలుగా, కళ్యాణమండపాలుగా తీర్చిదిద్దితే ఎంతో





ఎలివేషను, మార్పు చేయబడిన ఎలివేషను


ఆదాయం ఉండటమేగాక ప్రజా కళ్యాణమండపాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే మనం వెనుకబడినతనాన్ని పోగొట్టుకోవచ్చును.

స్థానిక సంస్థలు పన్నులు విషయంలో రాయితీలు యిస్తే యీ మండపాల నిర్మాణకాలం సులభతర మవుతుంది. స్థానిక సంస్థలు ఆర్థిక దుస్థితితో చేయలేని పనులను సహితము ఇతర ప్రజాసంస్థలు చేయటం జరుగుతుంది. యువకరం వ్యక్తులు కూడ ముందుకు రావచ్చును. సామాన్యులుకూడ నిర్మించవచ్చును.

కళ్యాణమండపాలు అవసరాలు కూడా ప్లానులో పొందుపరచాలి. దాని వలన కళామండపానికి, ఆర్థిక సౌష్టవం ఏర్పడుతుంది. కళామండపాల అవసరం, కళ్యాణ మండపం అవసరాలు దగ్గర దగ్గర ఒకేలా వుంటాయి.



ఎదరనుండి కనబడే రూపం





లోపలి భాగాన్ని చూపే చిత్రం

| కళామండపం | కళ్యాణమండపం |
|---|---|
| స్టేజి | వేదిక |
| సీలింగు | సీలింగు |
| ఫ్యానులు | ఫ్యానులు |
| లైటింగు | లైటింగు |
| క్యాంటీను | డైనింగు హాలు |
| గ్రీన్‌రూము | డ్రస్సింగు రూము |
| కళాకారుల లాడ్జింగు | విడిది గదులు |

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లమీద, దొడ్లలో నాటక ప్రదర్శనలువేసే పరిస్థితి తప్పిపోతుంది.

ఈ మండపాల నిర్మాణానికి బ్యాంకులు అప్పులు యివ్వడం అవసరం. బ్యాంకులు యిచ్చే సాధారణ అప్పుల పథకము అంతా రాష్ట్ర ప్రభుత్వము యీ విషయంలో ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించి, అప్పులు యిచ్చేటట్లు చేయాలి.

మరీ గ్రామీణ ప్రాంతాలలో వినోద అవకాశాలు తక్కువగా వుంటున్నాయి. నాటకాలు, సంగీత, నృత్యాలకు సావిళ్ళుతప్ప హాళ్ళు లభ్యం కావటంలేదు. కనుక ఇటువంటి కాలంలో చాలా ప్రాంతాలలో పంచాయతీరాజ్ కార్యక్రమాలక్రింద నిర్మింప




బయటినుంచి కనబడేది

బడిన కమ్యూనిటీ హాళ్ళను కళామండపాలుగాను, ప్రజా కళ్యాణ మండపాలుగాను తీర్చిదిద్దితే పంచాయతీరాజ్ కార్యక్రమాలలో సాముదాయక ఉపయోగానికేగాక, వృత్తి నాటక ప్రయోజనాలుగాని లేక ఔత్సాహిక కళాకారులుగాని గ్రామీణ ప్రాంతాలలో కళారూపాలను ప్రదర్శింపగలరు. ఇవి ప్రదర్శించేందుకు అవకాశాలు ఏర్పడినప్పుడు చెల్లాచెదురుగా వున్న ఈ కళాకారుల సంఘాలు తయారయ్యేందుకు అవకాశాలు మెరుగవుతాయి. ఈ హాళ్ళలో గ్రామీణ ప్రాంతాలలో సభలు, సమావేశాలు జరుపుకొనేందుకు ఉపయోగపడతాయి. కళ్యాణ మండపాలలో ముఖ్యంగా పరిశుభ్రత, సీటింగు విషయములు మొదలగునవి చాల ముఖ్యం. ఈ కళా (కళ్యాణ) మండపాలు వివిధ దశలలో నిర్మించవచ్చు.

$40 \times 80$ హాలు, కుర్చీలు, బల్లలు, లైటింగు, ఫ్యానులు, పరిశుభ్రతకు ఏర్పాట్లు, ఇవన్నీ క్రమేణా ఏర్పాటు చేసుకోవచ్చును. అందువలన ఖాళీగావున్న భవంతులు కలిగినవారు వెంటనే ప్రయత్నించవచ్చును. పట్టణ జనసంఖ్యకు, వాని నిర్మాణానికి ఏదైనా సంబంధం వున్నదా అని చూడవచ్చు. ఈనాటి పరిస్థితులనుబట్టి 1 లక్షమందివున్న పట్టణంలో 5 వరకు అవసరం వుంటుంది. మీ పరిశీలనకు ఒక పాత హాస్టలు భవనాన్ని ఏ విధంగా కళా (కళ్యాణ) మండపంగా మార్చటానికి వీలవుతుందో పైన ప్రచురించిన చిత్రాలలో వివరించబడింది.

ఈ రోజులలో వివాహాలు కుటుంబ సాంఘిక జీవితంతో సంబంధించినంత వరకు చాలా ముఖ్యమైన సంఘటన. దానిని ఘనంగా లోపరహితంగా చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతారు. దానిని తమ ఇళ్ళల్లోనే చేసుకోవాలని ఉబలాట పడతారు. ఆహ్వానితులందరికీ సరియైన సౌకర్యాలు కావాలంటే చిన్న చిన్న ఇళ్ళలో అది వీలయినా

చాలా ఖర్చుతోకూడిన పని. ఏర్పాట్లలో అలంకరణ ఆహ్వానితుల సంఖ్యనుబట్టి మనిషికి 1 రూపాయకు తక్కువకాకుండా అవుతుంది. ఎంతో శ్రమపడాలి. అందువలన అన్ని సౌకర్యాలు ఉన్న కళ్యాణమండపంలో వివాహము జరిగినపుడు, పెండ్లి చేసే వారికి, ఆహ్వానితులకు, అన్నివిధాలైన సదుపాయాలు సమకూరుతాయి. అపూర్వమైన అనుభూతి కలుగుతుంది. పెండ్లి బ్రహ్మాండంగా చేశామని ఒక మండప ప్రాంగణంలో చేశామన్న తృప్తి కలుగుతుంది.

సామాజిక జీవితంలో అంతస్తుకు చిహ్నంగా (స్టేటస్‌సింబల్) వివాహము జరగాలన్న భావం పెరగడంతోను, సౌకర్యాలు అన్నీ వుండటంతోను, ఇంటిదగ్గర కంటే కళ్యాణమండపాలవద్ద జరిగితే సరియైన వేళకు సకల హంగులతో భోజనాది సౌకర్యములు లభ్యమౌతాయన్న భావం కలుగుతున్నది. అందరూ టైముకు కట్టుబడి వుంటారు.

తరువాత రోజులలో ఇతర కార్యక్రమాలు డ్యాన్సులు, సంగీత కచేరీలు, వినోద కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు వాటి ప్రత్యేక ఉత్సవాలు (చేనేత కుటీర పరిశ్రమల ప్రదర్శనలు,ఈ మధ్య ప్రత్యేక అమ్మకం వారోత్సవాలు) మీటింగులు జరుపుకోవచ్చును.

ఆదాయ వివరాలు : ఆంధ్రప్రదేశ్‌లో 30 వరకు వివాహాలు ఉంటాయి. ఏర్పాటుచేసే సౌకర్యాలనుబట్టి ఆదాయం పెరుగుతుంది. ఏ యితర ఖర్చులు లేక గౌరవంగా ఆదాయాన్ని పొందవచ్చును. మద్రాసులాంటి పట్టణాలలో పై సౌకర్యాలకు ప్రత్యేకంగా లెక్కలు విడిగా చేసుకొన్నప్పుడు భవనాలకు రు. 30,000 తక్కువ కాకుండా వస్తోంది. లగ్నాలకాలంలో ఏ కళ్యాణ మండపం ఖాళీ వుండదు అందువలన ఆదాయం రాదేమోనన్న భయంలేదు.

ఆంధ్ర ఫిలిమ్ చేంబర్, రైస్‌మిల్లు కళ్యాణమండపంగా పూర్తికాకపోయినా ఎంత ఆదాయం వస్తోందో పరిశీలించవచ్చును. ఇవి అందరికీ అవసరమైన స్థలాలు కనుక, మున్సిపాలిటీ, పంచాయతీల నుండి ప్రభుత్వంనుండి టాక్స్‌రాయితీగా యిస్తున్నారు. వారు నిర్మించవసరం లేకుండా ఈ సాంఘిక అవసరం సమకూరుతున్నందున వారు దానిని ప్రోత్సహించాలి. పట్టణ పారిశుద్ధ్యం, సీజనులో గొడవ లేకుండా ప్రశాంత దృష్టితో పోలీసుశాఖ కూడా ఈ కళ్యాణమండపాలు ప్రోత్సహిస్తున్నారు. ఈ మండపాలు ముందు ముందు అన్ని సౌకర్యాలు ఏర్పరిచితే హోటలు పరిశ్రమకంటే అవసరమయినవి, కనుక తప్పక ఆదరణ పొందు

తుంది. కొద్ది ఖర్చులు తీసుకొని ఇతర వినోద కార్యక్రమాలను యివ్వవచ్చును. సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రోత్సహమిస్తే కళారంగాలలో ఎంతో అభివృద్ధి సాధించవచ్చు. ఇది పట్టణాలలోనే కాకుండా గ్రామాలలో కూడా ఎంతో అవసరం. దాని ఆదాయ అవకాశాలు ఎక్కువ చెప్పనవసరం లేదు సినిమాహాలు నిర్మాతలు వారి పరిశ్రమకు సన్నిహితంగానే ఉంటుంది కనుక వారు కొద్దిఖర్చుతో వానిని నిర్మించి మంచి ఆదాయాన్ని పొందవచ్చును.

గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తులు ఇవి నిర్మించటముగాక, పంచాయతీరాజ్ వారుకూడా చొరవ తీసుకొనేట్లు కృషిచేయాలి.


కళ్యాణమండపాలు సామాన్యులుకూడా నిర్మించవచ్చును. ఇండ్లమీద ఎంతో ఖర్చుచేసే బదులు యిలాటి సౌకర్యాలు కలిగించి ఆదాయాన్ని పొందవచ్చును. ఇండ్ల ప్రక్కన 1000 చ. గజాల ఖాళీ జాగాలోకూడా నిర్మించవచ్చును. సాంఘికంగా మంచి సానుభూతి కలుగుతుంది. అలాంటి ప్లాను ప్రక్క పేజీలో ఇవ్వబడింది.

## ఆర్థిక సహాయం


హోటల్ పరిశ్రమ గురించి అప్పులు యిస్తున్న ఫైనాన్సు కార్పొరేషను కళా, కళ్యాణమండపాలకు అప్పులు యిప్పించే ఏర్పాటుచేయాలి. అదే విధంగా కో-ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా కూడా యిప్పించాలి. బ్యాంకులు చాలా చోట్ల ఇస్తున్నాయి. మొత్తం విలువలో కొంతశాతం మొత్తంకూడా యిస్తున్నారు. లైఫ్ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కూడ యివ్వవచ్చును.

కనుక ఇలాంటి అవకాశాలున్న, కళా, కళ్యాణమండపాలను నిర్మించడానికి అవకాశాలున్న ప్రతివారూ ముందుకు రావాలి. ఈ సాంఘిక అవసరాన్ని గుర్తించి తగు విధంగా ముందుకువచ్చిన వారికి ప్రజలనుండి ఎలాగూ ప్రోత్సాహం లభిస్తుంది. ప్రభుత్వం యితర సంస్థలు వానిని ప్రోత్సహించాలి.

ఆంధ్ర నాటక సంఘంవారు ప్రతి జిల్లా కేంద్రాలలో నాటకాల హాలులు నిర్మించాలనుకుంటున్నారు. వారు కూడా ఈ విధంగా కళ్యాణ మండపాలను సమన్వయ పరచే ధోరణిలో నిర్మించితే ఆర్థికంగా పుష్టి చేకూరుతుంది.




క ళ్యా ణ మ ం డ ప ం ప్లా ను



SOUTH ELEVATION

ప్లాను రూపకర్త . బి. మోహన్, స్టెర్లింగ్ అవెన్యూ, నుంగంబాకం, మద్రాసు-34.

## కళ్యాణమండపం ఉపయోగించుకొనువారు పాటించవలసిన సూచనలు

1. ఉపయోగించుకొనుటకు ముందు పర్మిషను తీసుకొని వచ్చినట్లు అచ్చటి వాచ్ మెన్‌కు తెలియజేసి, ఆఫీసువారి నుండి వాచ్ మెన్‌కు ఇనస్ట్రక్షన్స్ వచ్చునట్లు చూడవలయును.

2. ఎలక్ట్రిసిటీ లెక్కలు చూచుకొనవలెను.

3. పరిశుభ్రముగా వుంచవలయును. మీరు వచ్చునప్పటికి ఎంత శుభ్రముగా వున్నదో అంతకంటే ఎక్కువ శుభ్రముగా వుంచి మీ తదుపరి వచ్చువారికి నచ్చునట్లు చేసి వెళ్ళవలయును.

4. ఉపయోగించుకొనుట పూర్తయిన తదుపరి వెళ్లునపుడు స్థలము పరిశుభ్రము గావించి, అంతకు ముందు తీసిన గోతులు మొదలగునవి పూడ్పించవలయును. చెత్త చెదారం లేకుండా శుభ్రము చేయించవలెను. వాసములు మొదలగు సామాను ఏమీ వుంచకుండా వుండునట్లు చూడవలయును.

5. భోజనములయిన పిదప ఆకులు, కాగితములు మొదలయినవి బయట పారవేయక, స్థలం మూలనందు గల వరలలో వేయవలెను. శానిటరీ ఇనస్పెక్టరు గారికి తెలియజేసి మరునటిరోజు ఉదయమే ఆకులు మొదలగునవి తీసుకొని వెళ్ళు ఏర్పాటు చేయవలయును. ఆ విధముగా గాక ఆకులు మొదలగునవి బయటవేసిన ఎడల జంతువులు మొ॥ వాటిచే రోడ్డంతయూ, చిందరచేయబడి మీరు ఆహ్వానించిన ఆహ్వానితులకే అసహ్యము కలుగును. అంతేగాక రోడ్డు అపరిశుభ్రముగావింపబడిన దని మునిసిపాలిటీ వారు నోటీసు ఇవ్వగలరు. కాన యీ విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించి మాతో మీరు సహరించగలరు.

6. జరుగు కార్యక్రమములకు ఏమయినా లైసెన్స్‌లు, పర్మిషన్లు అవసర మయిన ఎడల ముందుగా, ఉపయోగించుకొనువారే దరఖాస్తుచేసి పొందవలయును.

7. ఉపయోగించుకొనుట పూర్తయిన తదుపరి శుభ్రము చేయకుండా వెళ్ళునపుడు శుభ్రము చేయుటకు ఎంత ఖర్చగునదీ తెలుసుకొని ఆ ఖర్చులు యిచ్చి వెళ్ళవలయును.

8. ఉపయోగించుకొనుట పూర్తిఅయిన పిదప, వాచ్ మెన్‌ను పిలిచి, స్థలము శుభ్రముగా వున్నదని వాచ్ మెన్‌కు చూపించి, వాచ్ మెన్‌తో చెప్పి వెళ్ళవలయును.

9. తరువాత వచ్చువారికి ఎట్టి అసౌకర్యము లేకుండా చేసి వెళ్ళవలయును. గోడలు మొ॥నవి ఏ మాత్రము చెడకుండా వుండునట్లు చూడవలయును.

10. ఉపయోగించుకొనుట పూర్తయిన తదుపరి వెళ్ళునపుడు ఆఫీసులో చెప్పి వెళ్ళవలయును.

11. నిర్ణయింపబడిన గడువు లోపలనే స్థలము ఖాళీ చేసి, తదుపరి వచ్చు వారికి సౌకర్యము కలుగ జేయవలయును.

12. దినము అనగా ఉదయం 6 గం. నుండి మరునాడు ఉదయం 6 గం. వరకు.

13. కుర్చీలు,బల్లలు, సామానులు, వడ్డన సామాగ్రి, వంటసామాగ్రి అలంకరణ సామాగ్రి సరిగా అప్పజెప్పవలెను. ఏవైనా పగిలిపోయినా, చెడిపోయినా, పోయినా మీరే బాధ్యులు.

14. అప్లికేషను సరిగా నింపి నిబంధనలను అనుసరించవలెను.

# హాలు రిజర్వేషన్‌కు దరఖాస్తు

1. దరఖాస్తుదారుని పేరు :

   పూర్తి అడ్రసు :

2. హాలు రిజర్వేషన్ కోరబడిన తేది :

3. ఎందునిమిత్తం :

నేను/మేము క్రింది నిబంధనలను చదువుకొని అందుకు సమ్మతించి యీ దరఖాస్తును దాఖలు చేయటమైనది.

1. హాలు కావలసినవారు అలాట్ అయిన వెంటనే నిర్ణయింపబడిన సొమ్ము డిపాజిట్టు చేసి రశీదు పొందవలెను.

2. రిజర్వు చేయబడిన తేదీన దరఖాస్తుదారు హాలు ఉపయోగించుకొనక పోయిననూ డిపాజిట్టు వాపసు చేయబడదు.

3. బిల్డింగు, దానికి సంబంధించిన ఎలక్ట్రిక్ ఫిట్టింగ్సు, ఫర్నిచరు, పంపులు, బేసినులు కుర్చీలు, బల్లలు ఇంకా ఇతర సామానులు దరఖాస్తుదారు ఉపయోగించుకొని యధాస్థితిలో వున్నట్లు రశీదు పొందువరకూ దరఖాస్తుదారుని బాధ్యత అయివున్నది.

4. అట్టి యధాస్థితిలో లేని సామానులను అనగా డ్యామేజి అయినా, గైరువిలియా అయినా, అట్టి సామానులను క్రొత్త సామానులతో రిప్లేసుచేసి యిచ్చుటగాని, లేక సదరు సామానులు ఖరీదు చెల్లించుటకుగాని దరఖాస్తుదారు బాధ్యుడై వుండును.

5. దరఖాస్తును ఏ కారణము చెప్పకయే త్రోసిపేయు అధికారము కమిటీ వారికి వున్నది.

6. హాలు రిజర్వు చేయబడిననూ అవసరము కలిగిన ఎడల అట్టి రిజర్వేషన్ క్యాన్సిల్ చేసి 48 గంటలు ముందుగా దరఖాస్తుదారునికి తెలియపర్చు అధికారము కలదు.

7. హాలులో జరుపబడు కార్యక్రమములకు ఏవైనా లైసెన్సులు అవసరమైన ఎడల దరఖాస్తుదారేపొంది సదరు కార్యక్రమమునకు 24 గంటలు ముందుగా శక్రటరీగారికి చూపించవలెను.

విజయవాడ.

ది............ దరఖాస్తుదారుని సంతకం.


---

ఆఫీసు రిఫరెన్సు నిమిత్తం

ఆమోదించబడినది / లేనిది : సంతకం.

# చిన్న బడ్జెటు హాలులు

ఈ రోజుల్లో మానవునికి స్వల్పవ్యయంతో వినోదం సమకూర్చగల సాధనం సినిమాతప్ప మరొకటిలేదు. సినిమాలు కేవలం వినోద విజ్ఞానాలనుగురించే గాక గ్రామీణులకు సహకరించే వ్యవసాయం మొదలగు విషయాలలో కర్షక కార్మికులకు ఉపయోగపడే డాక్యుమెంటరీలు, ఆరోగ్య విషయాలమీద, కుటుంబ నియంత్రణ ప్రచారం గురించి, మొదలగు సమస్యలమీద షార్ట్ పిక్చర్స్‌ను ఫిలింస్ డివిజన్ నిర్మిస్తున్న విషయం విదితమే.




SKETCH VIEW OF THE FIRST "SEMI-PERMANENT" THEATRE CONSTRUCTED IN MADRAS.

ప్రొజెక్టర్ పైన ఏర్పాటు చేయబడింది. క్రిందనే పెట్టుకొనవచ్చును. ఖర్చుతగ్గుతుంది. గోడలకు బదులుగా కొంత వరకు రేకు వాడబడింది. దిగువభాగం గోడ అవసరాన్నిబట్టి కట్టుకొనవచ్చును.


# సినిమా హాలులు

గ్రామ ప్రాంతాలలో కూడా సినిమా హాలులు పెరిగిననాడు వ్యవసాయరంగ అభివృద్ధికి సంబంధించిన విషయాలమీద, ఆరోగ్య విషయాలమీద చిత్రాల సంఖ్య తప్పకుండా పెరుగుతుంది. ఆదాయం కూడా పెరుగుతుంది. ఆంధ్ర పట్టణములలో మునిసిపాలిటీలకు, పంచాయతీలకు వచ్చే ఆదాయం పరిశీలించితే ఆదాయంలో సగానికి పైగా వినోదపు పన్ను ద్వారా వస్తోంది.

ప్రతి వినోద విజ్ఞాన కార్యక్రమంలోను చెడుకంటే మంచే ఎక్కువగా వుంటుంది. చెడు వున్నదని ఒక కళారూపాన్ని త్రోసివేయలేము. సాయంకాల

మయ్యేటప్పటికి యేదో విధంగా వినోద విజ్ఞానాలను పొందే అవకాశము తక్కువ. తక్కువ ఖర్చుతో ఎక్కువ వినోదంపొందే సినిమా మాత్రము వారికి అందుబాటులో లేదు. అందుకు వారు దగ్గరలోవున్న పట్టణానికి వెళ్ళవలసివస్తోంది. సినిమాల ద్వారా మానసిక ఉల్లాసమేగాక, యీనాటి సాంఘిక పరిస్థితులు, కుటుంబ సమస్యలు, పరిష్కారాలు మొదలగువాటి స్వరూపం తెలుసుకోగలుగుతారు.

ఈ నాడు సంవత్సరానికి 70 చిత్రాలవరకు విడుదలవుతున్నాయి. చిత్ర నిర్మాణం ప్రారంభించిన మొదటి రోజులలో పౌరాణిక గాథలు మాత్రమే వచ్చాయి. ఆ పిదప నిర్మాతలు విప్లవాత్మక, సాంఘిక చిత్రాలు నిర్మించారు. తరువాత నెమ్మది నెమ్మదిగా పరిస్థితులకు, ప్రజాభిరుచులకు అనుగుణంగా ప్రేక్షకుల విభజనను బట్టి అనేకసాంఘిక, జానపద, క్రైమ్ చిత్రాలు వస్తున్నాయి. కుటుంబ గాథలు ఎక్కువగా కనబడుతున్నాయి. ఆ సినిమాలు వాస్తవిక జీవితంలో వారి వారి సమస్యలకు వివరణ ధోరణిలో నీతిని బోధించేవిగా వుంటున్నాయి. అందువలన ఆ ప్రేక్షకులను అనుసరించే చిత్రాలుకూడా వస్తున్నాయి. గ్రామ ప్రాంతాలలో ప్రదర్శనశాలలు పెరి




హాలులోపలి సీటింగు సౌకర్యం. చక్కని తెర, చక్కని సీటింగు వేసుకొంటేచాలు, అలంకరణలు లేకుండానే ఎంత అందంగా వుంటుందో చూడండి.

గితే గ్రామీణ వాతావరణంతో కూడిన సంవిధానాలు వస్తాయి. థియేటర్లు ఎక్కువగా పట్టణాలలోనే వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో హాలులు తక్కువ వున్నాయి. ఒకవేళ గ్రామప్రాంతంవారు పట్టణాలకు రావాలంటే మగవారు మాత్రమే

రాగలరు. అదే సినిమా థియేటర్‌కనుక గ్రామంలోవుంటే, కుటుంబ వత్తిడి మధ్య జీవిస్తూవుండే గ్రామ స్త్రీలుకూడా మానసికంగా అభివృద్ధి చెందటానికి, ఆహ్లాదం కోసం సినిమాచూసే అవకాశం వుంటుంది. అలా గ్రామంలోనే సినిమాలేనినాడు ఎంతమంది స్త్రీలను సినిమాలకోసం పట్టణాలకు పంపటానికి ఇష్టపడతారు ?


కనుక గ్రామాలలో రేడియోలు ఎలా వున్నాయో, అంత విస్తృతంగాను సినీ ప్రదర్శనశాలలు నెలకొనిననాడు మరింత ఎక్కువగా గ్రామీణులు సినిమాలు చూసే అవకాశం లభిస్తుంది. ప్రభుత్వం ధనాభావ కారణంగా పైన చెప్పినట్లు గ్రామగ్రామానికి సినిమాహాలు నిర్మించలేనప్పుడు ప్రైవేటు వ్యక్తులయినా ముందుకు రావాలి. అలా ముందుకు వచ్చినవారికి సినిమాహాలు నిర్మించటానికి గాను చట్టాన్ని తగు విధంగా సవరించి, ప్రోత్సహించాలి. అంతేగాక గ్రామ ప్రాంతములలో వినోదపు పన్ను తగ్గించి ప్రవేశరుసుము తగ్గించాలి. ఆ విధంగా చేసినట్లయితే ప్రదర్శనశాలలు నిర్మించటానికి ఎంతోమంది ముందుకు వస్తారు. బొంబాయిలో వినోదపు పన్ను వివిధ స్లాబులలో ఉంటుంది.

చిన్న బడ్జెట్ హాల్సు ప్రోత్సహించటానికి ఒకేసారి పెద్ద పెట్టుబడులు అవసరం లేకుండా 5 ఏండ్లలో పర్మినెంటుగా మార్చే విధంగా చట్టాన్ని రూపొందించాలి.

బ్యాంకులు జాతీయం చేయబడిన తరువాత గ్రామ ప్రాంతాలలో ప్రదర్శన శాలలకు అప్పులు యిచ్చేటటుల ప్రభుత్వం ఏర్పాటు చేయించాలి. అప్పుడు గ్రామ సీమలలో సినిమాలు చూసే అలవాట్లు పెరుగుతున్న రోజులలో గ్రామీణులకు ఒక చక్కటి కాలక్షేపానికి ఏర్పాటు-ప్రభుత్వం, పరిశ్రమ చేయగలుగుతాయి. అంతేగాకుండా గ్రామ ప్రాంతాలలో నాగరికత పెరుగుతున్నకొద్దీ వినోద అవకాశాలు పెరగాలి. సాయంకాలానికి ఉల్లాసాన్ని కలిగించే అవకాశాలు సాంఘిక వ్యవస్థ కలిగించిననాడు అచ్చట పరిస్థితులుకూడా ఆ సమాజ జీవనాన్ని సుఖప్రదం చేయటానికి వీలవుతుంది. గ్రామప్రాంతాలలో విసిగిపోయిన ప్రజలకు, కుటుంబ వ్యధలతో కృంగిపోయే ప్రేక్షకులకు వినోద అవకాశాలు కలిగించాలి. ఆ విధంగా వుండటంతో గ్రామీణప్రాంతాలలో పరిశ్రమలులేక అనుబంధపరిశ్రమలు పంజాబులోలాగా, ఇటలీలోలాగా పెరిగే అవకాశాలు, ఆలోచనలు పెరుగుతాయి.

# చిన్న బడ్జెటు ప్రదర్శన శాలలు

చిన్న బడ్జెటు ప్రదర్శనశాలలు తక్కువ ఖర్చుతో ఎక్కువ వినోదం అందివ్వగల సినిమా ప్రదర్శనశాలలు ప్రతిచోటా ఎంత ఎక్కువగా నిర్మించితే అంత




మానవుని శరీరం నిర్మింపబడ్డ ప్రాథమిక సూత్రాల ననుసరించి శబ్దం, లైటింగు ఏర్పాట్లు చేస్తే ప్రదర్శనశాలలు ఎంతో అందంగా వుంటాయి. మానవుని శిరస్సులో ప్రదర్శనశాల ఎంత చక్కగా యిముడుతుందో చూడండి.

లాభదాయకము. నిర్మించవలసిన అవసరం, ఆవశ్యకత వుంది. కాని యీ రోజులలో థియేటరు నిర్మాణము ఎక్కువ ఖర్చుతో జరుగుచున్నది. అలాగాక, అవసరమైన ఖర్చులు తగ్గించి, తక్కువ బడ్జెటుతో సినిమాహాలు నిర్మించడం అవసరం. ఈ దిగువప్లానులు, ఎస్టిమేట్లు, సూచనలు అందుకు దోహదం చేస్తాయి.

తక్కువ బడ్జెటులో థియేటరు నిర్మాణము లాభదాయకమని ప్రదర్శనశాలలు నిర్మించదలచినవారు గ్రహించాలి.

ప్రదర్శనశాలలు నిర్మించటానికి ఎంతోమంది ఉత్సాహవంతులు ముందుకు వస్తున్నారు. కాని సరి అయిన వివరములు లేకపోవడమువలన ఆశించినంతగా ముందుకు రాలేకపోతున్నారు. నిర్మాణ పరిస్థితుల్ని గ్రహించకుండా నిరుత్సాహపడుతున్నారు. అందుకుగాను ముందుకు వస్తున్న యువకులకు ప్రోత్సాహ మివ్వడానికి యిందులో నుదాహరించిన సూచనలు కొన్ని యివ్వబడినవి.

హాలు సైజు ఆ ప్రాంతాల జనసంఖ్యనుబట్టి వుంటుంది. పట్టణాలకు 60 × 100 అ. మామూలు కేంద్రాలకు 50 × 90 అ. చిన్న పంచాయతీలకు 40 × 80 అ. చాలు.

హాలు నిర్మించే స్థలము వ్యాపార కేంద్రాలకు దగ్గరగా వుండాలి. స్త్రీ ప్రేక్షకులకు రాత్రివేళ రావటానికి భయం లేకుండా వుండాలి. ఏ విధంగా నిర్మించినట్లయితే అనువుగాను, లాభకరంగాను వుంటుందో అని ముందు ఆలోచించాలి. తక్కువ పెట్టుబడితో ఒక లక్షరూపాయలలో థియేటరును చౌకగా నిర్మాణం చేయవచ్చా? ఎట్లా, ఏ పరిస్థితులలో చేయవచ్చును-అన్న వివరాలు యీ వ్యాసంలో సూచన ప్రాయంగా యివ్వబడ్డాయి. ఈ పద్ధతిన నిర్మించబడ్డ హాలులు చూడాలి.

హాలు 6 వేలుపై జనాభా వున్న ప్రతి గ్రామంలోను నిర్మించవచ్చు. పౌరు గూళ్ళనుబట్టి కలక్షన్లు వుంటాయి. హాలుముందు 20 అడుగులు, ఇరుప్రక్కల 20 అడుగులకు తక్కువ గాకుండా ఖాళీస్థల ముండవలెను. హాలు చూరులు 10 అడుగుల కంటె ఎక్కువ ఎత్తుగా వుండవలెను. వివరములు లైసెన్సింగ్ అథారిటీవద్ద తెలుసుకొనవచ్చును. వ్యాపారమునకు ఆ కేంద్రం ఎలా వుంటుందని డిస్ట్రిబ్యూటర్లను, అనుభవజ్ఞులైన వారిని అడగవచ్చును.

చలనచిత్ర ప్రదర్శనశాలలు నిర్మించేవారు యీ దిగువ నుదహరించిన ప్రాథమిక సూత్రాలు ముందుగా తెలుసుకోవాలి.

నిర్మించే థియేటరులో తెరపై బొమ్మ వీలైనంత పెద్దదిగా పడేటట్లుండాలి.

సీట్లకు—తెరకు: మధ్య, దీర్ఘ-హ్రస్వ దృష్టులకు మధ్యగా వుండాలి. సినిమాతెర కొంచెం ఒంపుగా వుండాలి. ఈ తెర ఒంపు బహు జాగ్రత్తతో చేయించాలి. ఈ ఒంపుకు సినిమా ప్రొజెక్టరు జీరో ఏంగిల్‌లో వుండాలి.

సీటింగ్ చక్కగా వుండాలి. ప్రతి సీటునుండి చిత్రము చూడటానికి వీలుగా వుండాలి. సీటింగ్ వేయునప్పుడు యిది గమనించాలి.

శబ్దము అన్ని వైపులకు శ్రావ్యముగా వినబడేటట్లు వుండాలి. లైటింగ్ సమానంగా వుండాలి. ముఖ్యంగా లైటింగ్ ఎప్పుడూ తెరవైపుకు ఫోకస్ చేయబడి వుండాలి.

ఆడిటోరియం అలంకరణ అనేది తక్కువగాను, అవసరంకంటే ఎక్కువ గాకుండాను, మితిమీరకుండాను వుండాలి. లేనట్లయితే ఒక మహల్‌గానో, పాలెస్ గానో వుంటుందిగాని థియేటరుగా వుండదు. అది వృధాఖర్చు మాత్రమే.


ఈ మధ్య కొందరు ప్రదర్శకులు తెర, ప్రక్కగోడలకు రంగు ఒకేవిధముగా వుండేటట్లు వేస్తున్నారు. కాకినాడవంటి కేంద్రంలో గోడలపైనే (తెరలేకుండా) చిత్రాన్ని ప్రదర్శించే పద్ధతి పెంపొందించారు. థియేటర్‌లో లైటింగ్ విపరీతంగా వుండరాదు. తెరవైపు లైటింగ్ వుండడము వలన తెరకు ఆకర్షణ ఎక్కువగా వుంటుంది.

పై సూత్రాలు గ్రహించి, ఇవన్నీ ఒక ప్లాను ప్రకారంచేయాలి. ఆ విధంగా చేయగలిగినప్పుడు సినిమా నిర్మాణ ఖర్చులు చాలావరకు తగ్గుతాయి. అలంకరణ నిర్మాణంలోనే సహజంగానే రావాలి. అంతేగాని ప్రత్యేక అలంకరణద్వారా రాదు. ఇది తెలుసుకొని, ప్రదర్శకులు అందుకు ప్రయత్నించాలి. థియేటరు నిర్మించే టప్పుడు ఖర్చులు తగ్గించుకొని తక్కువలో నిర్మించేటట్లు చూడాలి.

సినిమాహాలు నిర్మించదలచుకున్నవారు 'ఎ' ఫారంతో బాటు ఈ క్రిందివానిని జతపరచి పంపవలయును. 7 కాపీలు పంపవలెను. ఇతర వివరములను లైసె న్సింగ్ అథారిటీవద్ద తెలుసుకొనవచ్చును.

1. పూర్తిప్లానులు, సెక్షన్ ప్లానులు, ఎలివేషన్‌లు, స్పెసిఫికేషన్‌లు.
2. బ్లాక్ ప్లాను, లెట్రిన్స్, యూరినల్స్, బుకింగ్స్ షెల్టర్స్ మొ॥

3. సైట్ ప్లాను, థియేటరునకు చుట్టూ 200 గ॥ల ఖాళీ చూపబడు ఫోటో గ్రాఫికల్ స్కెచ్.




తెర, దాని పరిసరాలు, ఎంత క్లుప్తంగా, పరిశుభ్రంగా వుందో చూడండి. తెరదగ్గర ఎంత అలంకరణ తగ్గించితే అంత బాగా వుంటుంది అన్నది ఆధునిక ధోరణి. తెర ప్రక్కలకూడా రంగులు వేయుట తగ్గించివేయటం ఆధునిక ధోరణి. అంతా తెరగావుంచి బ్లాక్ మాస్కు చేస్తేచాలు.

(స్కేలు - 1 అం = 8 అడుగులు లేక 1/100; స్కేలు - 1అం = 40 అడుగులు. ఎస్. ఆర్. ఎఫ్ 1/480) మీటర్లలోను చూపవలెను.

దరఖాస్తులు పై నుదహరించిన ఫారములు (ఎ) 7 మరియు పై ప్లానులు 7 సెట్లు అన్నికాలమ్స్ పూర్తిచేసి సంతకములతో జతపరచి పంపవలయును. సదరు దరఖాస్తులను స్థలముయొక్క విక్రయ దస్తావేజు లేక లీజ్ డీడ్ (ఒరిజినల్ లేక ఎటెస్టెడ్ కాపీలు)లతో జతపరచి పంపవలెను. హాలు పర్మనెంటు అయినపుడు

పూర్తి టెక్నికల్ లెక్కలతో ఎస్టిమేట్స్ తయారుచేసి, (వైరింగ్, సీలింగ్‌లేకుండా) సదరు ఎస్టిమేట్ మొత్తంలో 1% ఫీజు క్రింద చెల్లించి, దరఖాస్తులను డిస్ట్రిక్టు మేజ స్ట్రేట్‌కు పంపవలెను. దరఖాస్తుపై రు. 2/-ల కోర్టు ఫీజు స్టాంపు కూడా అంటించ వలయును. టూరింగ్ సినిమాహాలు అయినచో లైసెన్సింగ్ అథారిటీవారిని అడుగ వలెను.

## నిర్మించిన తరువాత

నిర్మాణం పూర్తి అయినదని కలెక్టరుకు తెలియజేస్తూ బి 1 ఫారం లైసెన్సు కొరకు దరఖాస్తు పెట్టవలయును. బి 1 లైసెన్సు పొందుటకు యీ క్రింది సర్టి ఫికెట్లు కావలెను. లైసెన్సు ఫీజు సీటింగ్‌నుబట్టి కట్టవలయును.

1. బి. ఫారం లేక ఎలక్ట్రికల్ సిర్టిఫికెట్(పర్మినెంటు హాలుకు రు 100/-లు టూరింగ్ హాలుకు రు 60/-లు కట్టి కలెక్టరుద్వారా ఇన్‌స్పెక్టరుకు పంపవలెను.)

2. ఫైర్ సర్టిఫికెట్ (ఫైర్ స్టేషనులేని ఊరులో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు చూచెదరు.)

3. ఫిలిం డివిజను సర్టిఫికెట్.

ఇవన్నీ కలెక్టరుకు చేరిన 45 రోజులలోపల బి 1 ఫారం యిచ్చెదరు. ఈ సందర్భంలో సంస్థకు సంబంధించిన కాగితములు, మిషనరీ బిల్లులు కలెక్టరుకు దాఖలు చేయవలెను. బి 1 ఫారం లైసెన్సు తరువాత సేల్సుటాక్స్‌వారు ఫారం 4 యిచ్చెదరు. వారికి సెక్యూరిటీ డిపాజిట్ కట్టవలయును.


## సెమీ పర్మినెంటు హాలు

వివిధ దశలలో నిర్మించే చిన్నబడ్జెటు సినిమాహాలును సెమీ పర్మినెంటు హాలు అంటారు. 5 సం॥ అది పర్మినెంటుహాలు అవుతుంది. ఆ లోపుగా కొన్ని మినహాయింపులతో నిర్మించేవి సెమీ పర్మినెంటు హాల్సు. ఆదాయాన్ని పెంచి, ప్రేక్షకులకు వినోదాన్ని అందజేయడం ఈ నాడు మునిసిపాలిటీలకు, పంచాయతీలకు ఎంతో అవసరం. చిన్నబడ్జెటు థియేటరు ఆదర్శం, లక్షలోపు ఖర్చుతో హాలు నిర్మించటం.

అయితే ఈ హాలుల నిర్మాణానికి ముఖ్యంగా సెమీ పర్మినెంటు - నిర్మాణానికి

కొన్ని మినహాయింపులు కావాలి. అవి సత్వరంగా కావాలంటే దానిని గురించి ఆలోచించినపుడే వీలవుతుంది. మినహాయింపులు ఏర్పాట్లు కావాల్సినవి ఈ దిగువ ఇవ్వబడ్డాయి.

సెమీ పర్మినెంటు థియేటర్ల నిర్మాణానికి, యంత్రాలు, ఫర్నిచరు వగైరా సప్లయి చేయడానికి తగు హామీపై రుణ సహాయం చెయ్యవలసిందిగా ప్రభుత్వం బ్యాంకులకు, పెట్టుబడి సహాయక సంస్థలకు (ఫైనాన్స్ కార్పొరేషన్లు) సిఫారసు చెయ్యాలి. సెమీ పర్మినెంటు థియేటర్లకు విద్యుచ్ఛక్తి సరఫరా పర్మినెంటు థియే




ఇనుప స్తంభాలకు బదులు సిమ్మెంటు స్తంభాలు ఈ పద్ధతిలో సిమ్మెంటు ఇటుకలతో నిర్మించితే చాల చౌకలో భీములు, తలుపులపై లింటల్సు ఈ విధంగా నిర్మించవచ్చు. భవిష్యత్తులో వరండాలకు ఏర్పాట్లు చేసుకోవచ్చు. పాతపద్ధతి ట్రస్సులుగూడా కొంచెం వంపులో నిర్మించుకొంటే హాలు ఎత్తు ఎక్కువగా అగుపడుతుంది. 3 అడుగులవరకు కలసివచ్చేలాగు ఏర్పాటు చేసుకోవచ్చును. ఇంజనీరుతో వివరములు చర్చించవలెను.

టర్లకు అనువర్తించే రేటుకే జరగాలి. సెమీపర్మనెంటు థియేటర్లకు విద్యుచ్ఛక్తి సరఫరాకు తాత్కాలికమైన కనెక్షన్లు ఆధారంకాదు. అది పర్మనెంట్ థియేటర్ల కోవకు చెంది యుండడమే దీనికి కారణం. ఫైర్ ఫైటింగ్ పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు, కెమికలు తరహావిగాక సోడా తరహాకి చెందినవి – ఎక్స్‌ట్వింషర్ల వంటివి, పంపులు, ఫైర్ బక్కెట్లు ప్రమాణానికి కనీసం తగ్గించబడాలి.

కనుకనే మేము ఈ క్రింద పేర్కొన్న అవసరాలకు అనుగుణంగా లైసె

న్నులు లభించే పద్ధతిని సెమీ పర్మనెంట్ థియేటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించవల సింది.

1. పర్మనెంట్ థియేటర్లను నిబంధనలను పాటించే షరతుపై తర్వాతఅయి దేళ్ళపాటు లైసెన్సు మంజూరు చేయవచ్చు.

2. సీటింగ్ అవకాశాన్నిబట్టి, పర్మినెంట్ సినిమాహాలు ప్రాతిపదికగా లైసెన్సు రుసుము నిర్ణయించవచ్చు.

3. పర్మనెంటు థియేటర్ల పద్ధతిలోనే సెమీ పర్మనెంటు థియేటర్లకుకూడా ప్రక్కన ఖాళీస్థలం వుంచాలి.

4. పై కప్పుకు జి.ఐ. కోరుగేటెడ్ రేకులు, లేదా సిమెంటు ఆస్‌బెస్టాస్ రేకులు, లేదా నిప్పును అకర్షించని ఏ ఇతరమైన రేకులైనా ఉపయోగించాలి.

5. ఉక్కు పైపులు లేదా ఆంగ్యులర్ ట్రసెస్సూ వుండాలి.

6. సీలింగ్ మొదటి దశలో అక్కరలేదు.

7. సిలింగ్ ఫాన్లు, ఎగ్సాహాస్టు ఫాన్లు మొదటి దశలో అక్కరలేదు.

8. తలుపులు—గోడలు మొదటి దశలో వుండవు.

9. సెప్టిక్ టాంక్ పాయిఖానాలు వుండవు.

10. ఇటుక గోడలు—తలుపులు కిటికీలుగాక తాత్కాలిక ఏర్పాట్లు వుంటాయి.

11. ఖాళీస్థలం సిమెంటు చేయనక్కరలేదు.

కన్సెషన్ రేటుకు అనుమతి, లైసెన్సు యిచ్చే సమయాలలో తుది ఆమోదం తెలియజేయడానికిగాను థియేటర్ నిర్మాణంసాగే అన్నిఘట్టాలలోను ఆర్.అండ్ బి. శాఖవారు లైసెన్సుదారు కోరిన యెడల తనిఖీ చెయ్యాలి.

గోడలకు బదులు రేకులతో నిర్మించబడే పర్మనెంటు థియేటర్లు తెలంగాణాలో వున్నాయి. ఖమ్మంవంటి పట్టణంలో ఒక థియేటర్ పై విధంగానే గోడలకు బదులు కోరుగేటెడ్ రేకులతో నిర్మించబడింది. బాల్కనీకూడా వుంది. కట్టడానికి ఇనుప స్తంభాలు ఆధారంగా వున్నాయి.

సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణానికి అనుమతించడంద్వారా టూరింగు సినిమాలవల్ల కలిగే నష్టం వారించవచ్చు. ఇవి బి ఫారమ్ లైసెన్సుల పునరుద్ధరణ

ఆటలు లేని రోజులలో, ప్రదర్శన నిలిచిపోయిన సమయాలలో నిరుద్యోగంవంటి యిబ్బందులు టూరింగ్ సినిమాలకు ఏర్పడుతున్నవి. సెమీపర్మనెంటుథియేటరు ఎవరికీ పోటీకాదు. స్థానిక సంస్థలకు ఆదాయాన్ని తెచ్చే కేంద్రాలు సినిమాహాలులు.

అంతేకాదు. సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి చిన్న పంచాయతీలలో పన్నును 33⅓ శాతంనుంచి 25 శాతానికి తగ్గించవచ్చు. దీని వల్ల చాలా చోట్లకూడా థియేటర్ల నిర్మాణానికి బొంబాయిలో లాగా అవకాశం కలుగుతుంది.

| | | |
|---|---|---|
| ఎస్టిమేట్లు | షెడ్ 40 × 80 | 30,000/- |
| | ప్రొజక్టరు | 25,000/- |
| | సీటింగ్ | 10,000/- |
| | ఎలక్ట్రికల్ సామానులు వగైరా | 10,000/- |
| | ఇతర ఏర్పాట్లు | 25,000/- |
| | | 100,000 |

కొంచెం ఖర్చు పెంచుకున్నా పరిశుభ్రతకోసం చేయడం ఎంతైనా అవసరం. రెండవ ప్రొజక్టరు ఏర్పాటుచేయడం అవసరం అనుకుంటే యింకొక రు. 30,000/-లు అదనంగా అవుతుంది.

వరండాలు మొదలైన ఇతర సౌకర్యాలు నెమ్మది నెమ్మదిగా నిర్మించుకొనవచ్చును. ప్రదర్శనశాలల చరిత్ర చూస్తే ఇదే అగుపడుతుంది. సీలింగ్ కొత్తరకం పట్టాతో చేయబడి, బరువులేని పదార్థములు మార్కెట్‌లోనికి వచ్చాయి. దానిని ప్రభుత్వం అగ్ని ప్రమాదకరం కాదని సర్టిఫై చేయాలి.

## బ్యాంకులు — అప్పులు

జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు, వాటి అనుబంధ శాఖలు వ్యవసాయమునకు, పంపు సెట్టులకు, బావులు త్రవ్వటకు, గోడౌనులో పశుసంపద కొనుగోలుకు రుణాలు యిస్తున్నారు. ఇదే విధంగా క్రాప్ సిస్టమ్ అంటే చెరుకుపంట అయితే300నుండి 500 వరకు, వరిపంటకు 200 నుండి 300 వరకు రుణాలుమంజూరు చేసి, సదరు మొత్తమునకు పంట వచ్చిన తరువాత చెల్లించే పద్ధతిలో యిస్తున్నారు. ఇదే విధమైన ఆర్థిక సహాయం, రుణాల రూపంలో సినిమా థియేటర్లు నిర్మించ

దలచుకున్నవారికి సినిమాహాలులపైన, స్థలంపైన, మిషనరీపైన రుణాలు యివ్వ వచ్చును. ఆ విధముగా ఋణములు ప్రభుత్వం, బ్యాంకులు సౌకర్యం కలుగజేసిన నాడు సినీ థియేటర్లు ఆశాజనకంగా నిర్మించబడునని చెప్పక తప్పదు. విజయవాడలో ఒక హాలుకు 3 లక్షలు సిండికేటు బ్యాంకు అప్పు యిచ్చింది. అదే విధంగా గ్రామ ప్రాంతాలలో హాలులకు బ్యాంకులు అప్పులు ఇవ్వాలి. అప్పుడే బ్యాంకులు అభివృద్ధికి దోహదం చేస్తాయి. ప్రతి జిల్లాలోను లీడ్ బ్యాంకుగా వున్నవారు ఇవి పరిశీలించాలి.

## సినిమాహాలులకు అప్పులు

అయితే గుజరాత్ రాష్ట్రప్రభుత్వం ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంటుకార్పొరేషన్ ద్వారా సినిమాహాలులకు, హోటల్సుకు రుణాలద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఇస్తున్నది. సినిమాహాలుల్లో వాటి విలువనందు 80 మంజూరు చేయుచున్నారు. మొదటి రెండు సంవత్సరాలు ఏమీ వుండదు. ఈ రుణాలు 7 సంవత్సరాలలో 6 నెలలకొకసారి వాయిదాల పద్ధతిలో తీర్చవలెను. ఇందుకు వడ్డీ 10½% : 9 సంవత్సరాలలో తీర్చేపద్ధతిని వడ్డీ 12% చొప్పున లెక్క కట్టెదరు. 6 నెలల కొకపర్యాయం చెల్లించ వలసిన వాయిదా మొత్తం జూన్ 15, డిశంబరు 31 వ తేదీ లోపల చెల్లించ వచ్చును.

సినిమా రూల్సులో థియేటర్‌కు — థియేటర్‌కు మధ్య దూరం ఉండాలన్న నియమం ఒకటి రూపొందించ బడింది.

ఈ నియమావళిలో మార్పు తీసుకొని రావడము చాలా అవసరము. ఎందువల్లనంటే కేంద్రములలో ఈ నిబంధన థియేటర్ల నిర్మాణానికి అడ్డువస్తుంది.

(1) ట్రాఫిక్ ఎక్కువ కాలం వుండదు. కనుక పై నిబంధన అనవసరం. ఉన్నా కొద్ది సమయాలు మాత్రమే.

(2) థియేటర్లు దగ్గరకు వున్నప్పుడు ఒక వేళ యీ థియేటరులో సినిమా చూడటానికి అవకాశం లభించనప్పుడు వెంటనే దగ్గరలోవున్న థియేటరుకు ముఖ్యంగా స్త్రీ ప్రేక్షకులు వెళ్ళటానికి అవకాశము వుంటుంది.

(3) కేంద్రములలో బజారు లైటింగ్, ప్రయాణ సౌకర్యం (రిక్షా) చాలా తక్కువ. కనుక థియేటర్లు దూరదూరంగా వుండే ఎడల స్త్రీ ప్రేక్షకులు అంతగా ముందుకు రాకపోవచ్చును.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I
Acc. No. 11405

(4) పై క్లాజు ప్రకారము థియేటర్లు నిర్మించబడాలంటే, ఊరికి చివరగా నిర్మించుట జరుగుతుంది. కాని గ్రామానికి మధ్యలో వుండదు.

(5) ట్రాఫిక్ నిబంధనల కారణంగా అయితే ప్రక్క బజారులో గేట్లు ఉంటే చాలు.

(6) సినిమాహాలు ప్రేక్షకుల సౌకర్యం దృష్ట్యాగాని, వ్యాపార దృష్టిలోగాని, స్థానిక సంస్థల ఆదాయం దృష్ట్యాగాని — గ్రామానికి మధ్యలో వుండుటే లాభ దాయకము. అంతేకాని కొద్ది అసౌకర్యం కొరకు ఆదాయాన్ని తగ్గించే రూల్సును అంటే థియేటరుకు థియేటరుకు మధ్య వుండవలసిన దూరం క్లాజు సడలించుట ఎంతైనా అవసరము.

అంతేగాక, సినిమా థియేటర్ల నిర్మాణానికి కొన్ని బ్యాంకులు అప్పులిస్తు న్నాయి. అయితే ఎక్కువగా బ్యాంకులు వాటి బ్రాంచీలు వున్న కేంద్రములలో మాత్రమే అప్పులివ్వడము జరుగుతోంది. ప్రత్యేకమయిన పరిస్థితులలో మాత్రమే ఈ విధంగా యిస్తున్నారు. ఇలాకాక అన్ని గ్రామాలకుకూడా ఈవిధమయిన రుణములు లభించిననాడు థియేటర్లు ఇంకా ఎక్కువ కాగలవు. సినీ పరిశ్రమ ఇంకా ముందుకు వస్తుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఆదాయం మరింత పెరుగుతుంది. కనుక ఫైనాన్సు కార్పొరేషన్‌వంటి సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వం యీ విషయం గమనించి మరింత ఎక్కువగా ప్రోత్సహించాలి. ఈ రుణాలు సినిమాహాలు సెక్యూ రిటీమీద, మిషనరీమీద కూడ ఇవ్వవచ్చును.

లభించిన వివరముల ప్రకారం 1957లో తీసుకుంటే 200రోజులు ఉద్యోగం చేసేవారు 15 మంది వుంటారు. 120 రోజులు ఉద్యోగం చేసేవారు 12 మంది, 60 రోజులు పనిచేసేవారు 60 మంది వున్నారు.

ఈ విధంగా చిన్నకారు రైతులు గ్రామ ప్రాంతాలలో వారు కష్టపడి పని చేసిన అనంతరము వారు కోరుకునే ఆహ్లాదము, ఆనందం సినిమాలద్వారా లభి స్తుంది. గ్రామాలలోవున్న వైరుధ్యాలు, వైషమ్యాలు ఒకవిధంగా తగ్గుతాయి. విసుగు అనేది ముఖ్యంగా స్త్రీలకు కలుగకుండా జేస్తుంది సినిమా.

సెమీ పర్మనెంటు థియేటరువలన చాలా లాభా లున్నాయి. ముఖ్యముగా టూరింగ్ టాకీసులవారు ముందుకువస్తారు. ఈ సెమీ పర్మనెంటు థియేటరు 5 సంవ త్సరములలో పర్మనెంటు చేసుకొనే అవకాశముంది. సెమీ పర్మనెంటు థియేటరు పర్మనెంటు థియేటరుకు పోటీ కాదు. ప్రేక్షకుల రక్షణదృష్ట్యాకూడా ఇది చాలా మంచిది.

అంతేకాదు, మొదటిదశలో కాళీ స్థలములు సిమెంటుచేయుటకు, సీలింగుకు,

ఫ్యానులకు, కాంపౌండు గోడకు ఇతరములకు అయ్యే 40 వేలనుండి లక్ష రూపాయిలు ఖర్చు తగ్గించటం 1సెమీ పర్మనెంటు హాలు ఆదర్శం.

అంతేగాక, గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలు పెరిగే వాతావరణం ఈ చిన్న బడ్జెటు హాలులవలన వస్తుంది.

# బడ్జెటు హాళ్ళ నిర్మాణంలో స్థానిక సంస్థల పాత్ర

## సినిమాలద్వారా ప్రభుత్వాదాయం పెంపొందే మార్గాలు

ఒక్కో థియేటర్ నిర్మాణం కనీసం నాలుగు లక్షలనుండి 6 లక్షల రూపాయలవరకు వ్యయం పెరిగిన ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఇంత మొత్తాలు వెచ్చించి ప్రదర్శనశాలలు నిర్మించడం అసంభవం. తుదకు పెట్టుబడిఅయినా కొన్నాళ్ళకు మిగులుతుందనే నమ్మకం లేదు.

అందుకనే చిన్న బడ్జెట్లు హాళ్ళ (సెమీ పర్మనెంట్ థియేటర్లు) నిర్మాణం నేడు కాలానుగుణంగా రూపొందింది.

సెమీ పర్మనంటు థియేటరు నిర్మాణం ఒక లక్ష రూపాయలతో అన్నిహంగులతో సమకూరుతుంది.

కాగా ప్రతిపనికీ రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడాల్సిన స్థానిక సంస్థలు గణనీయంగా సెమీ పర్మనెంటు థియేటర్లద్వారా వినోదంపన్ను సమకూర్చుకొని, చాలా వరకు స్వయంసమృద్ధి సాధించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టగలవు.

సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణావశ్యకతను సినిమా పరిశ్రమలోనివారి కన్నా అధికంగా స్థానిక సంస్థల పాలన నిర్వహించే పెద్దలు గుర్తించాల్సివుంది.

| కేంద్రం | జనసంఖ్య | సరాసరి ఒకహాలు చెల్లించే వినోదపు పన్ను |
|---|---|---|
| 1 క్లాసు | 1½ లక్షల పైన | 1 లక్షరూపాయలకు పైన |
| బి ,, | 50 వేలకు పైన | 50 వేలకుపైన రు 65 వేలు |
| సి ,, | 25 వేలకు పైన | రు. 35 వేలు పైన |
| డి ,, | 10 వేలకు పైన | రు. 10-20 వేల మధ్య |

ఇప్పుడున్న థియేటర్ల ఆయా కేంద్రాలలో ఒక్కొక్క హాలు చెల్లించే వినోదపు పన్ను పైన యివ్వబడింది. ఇందులో 95 శాతం వినోదపు పన్ను స్థానిక సంస్థలకు చెందుతుంది.

ఈ విధంగా ఆలోచించినప్పుడు గ్రామీణ ప్రాంతాలలో థియేటర్ల నిర్మాణం పెరిగితే స్థానిక సంస్థలకు ఏ విధంగా అదనపు ఆదాయం వస్తుందో వివరించ నక్కరలేదు. ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వంపై స్థానిక సంస్థలు ఆధారపడాల్సిన దుస్థితి తప్పుతుంది.

ప్రధానంగా రాష్ట్ర పంచాయత్ రాజ్ పరిషత్‌వారు ఈ విషయంలో చొరవ తీసుకొని కృషి ప్రారంభించాల్సి వుంది.

అయితే సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణం విషయంలో యిప్పుడున్న చట్టాలు, నిబంధనలు అడ్డంకిగా వున్న విషయం గుర్తించక తప్పదు.

పర్మనెంటు థియేటర్లకు అనుమతించే నిబంధనలనే సెమీ పర్మనెంటు థియేటర్లకు అనువర్తింప జేయాలనే అభ్యర్థన.

స్థానిక సంస్థల ఆదాయం దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం సెమీ పర్మినెంటు థియేటర్ల గురించి ఉన్నతమైన స్థాయిలో సమగ్రమైన చర్యలు తీసుకొంటున్నందులకు అమాత్యవర్యులకు, అధికారులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

## స్థానికసంస్థల హాలుల ఆదాయంలో $\frac{1}{3}$వంతు భాగస్వాములు

82 మునిసిపాలిటీలు, 350 పంచాయతీ సమితులు, 15,000 పంచాయతీలు వుండగా వీటిలో 872 మాత్రమే థియేటర్లు వున్నవి. విజయవాడలో 18 లక్షలు, తెనాలిలో 8 లక్షలు వరకు ఆదాయం సినిమాలద్వారా వస్తున్నది. అంతేగాక ఎంత చిన్న కేంద్రములోనైనా 10,000/- తక్కువ కాకుండా వినోదపు పన్నురూపంలో జాతీయాదాయంగా వస్తోంది. ఈ విధంగా స్థానిక సంస్థలకు సినిమాలద్వారా ఇంటి పన్ను మొదలగు వాటితో సమానంగా పన్ను రావడం గమనించదగ్గ విషయం.


సినిమా వినోదపు పన్నుద్వారా లభించే మొత్తంవల్ల ఈ విధంగా వీరు సినిమాల ఆదాయంలో భాగస్వాములు కాగలరు. ఆ విధంగా జాతీయాదాయాన్ని అభివృద్ధి చేసుకొనే మార్గాలు పెరుగుతాయి. ఈ విషయమై సమగ్ర పరిశీలనలు జరిపి, చట్టంలో అవసరమైన మార్పులు తీసుకొనిరావడం చాలా ముఖ్యం. స్థానిక సంస్థల దృష్టిలో సినిమా అభివృద్ధికి అనువైన సౌలభ్యాలు చట్టంలోనివి అర్థం చేసుకొనడంలోకి రావాలి. సినిమాకు సంబంధించిన అన్ని శాఖలవారు సహృదయంతో సమగ్రమైన పరిశీలన చేసి, ముందుకు వచ్చి స్థానిక సంస్థల ఆదాయం

పెంపొందేలాగున సెమీ పర్మనెంటు థియేటర్ల నిర్మాణానికి అవకాశాలు కల్పించాలి.
ప్రభుత్వ వివిధ శాఖలు స్థానిక సంస్థల దృష్టిలో పరిశీలించాల్సిన ఆవశ్యకత.
అంతేగాక స్థానిక సంస్థలు సినిమాహాలుల ద్వారా ఎలా ఆదాయం పెంపొందించుకొంటూ పోవాలో పరిశీలించాలి.


గ్రామప్రాంతాలు నివాస యోగ్యములు కాగల సర్వీసు పరిశ్రమ సినిమా హాలులు. లక్ష రూపాయలతో నిర్మించడానికి అవకాశమున్న సెమీ పర్మనెంటు థియేటర్లు ఎలెక్ట్రికల్ లైసెన్సులు ఇచ్చే పద్ధతి నిర్మాణం ప్రోత్సహించాలి. టూరింగు థియేటర్లకు ఎలెక్ట్రికలు లైసెన్సు 45 రోజులకు మాత్రమే టెంపరరీ లైసెన్సు ఇస్తున్నారు. ఆ విధముగా గాక సంవత్సరమునకు లైసెన్సు యివ్వాలి. చీఫ్ ఎలెక్ట్రికల్ సర్టిఫికెట్ గనుక ఆ విధంగా ఇచ్చినట్లయితే, కరెంటు ఛార్జీలు తగ్గుతాయి. దీనివలన ఎన్నో సౌకర్యాలుగలవు. రెండు సంవత్సరాలకుగాను బాండు వ్రాసినట్లయితే కరెంటు ఛార్జీలు ఇంకా తగ్గుతాయి. కనుక, ఎలక్ట్రికల్ డిపార్టుమెంటువారు డిపార్టుమెంటు దృష్టిలోగాక, స్థానిక సంస్థల ఆదాయం దృష్టితోకూడా పరిశీలించినట్లయితే విస్తృతమయిన అభివృద్ధి కనపడగలదు. పి. డబ్ల్యు. డి. శాఖవారు కూడా త్వరగా లైసెన్సులు ఇచ్చే సహృదయంతో చూడాలి. ప్రొసీజరు తేలికచేయాలి. అప్పుడు సినిమాహాలులు కట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తారు. స్థానిక సంస్థలకు ఆదాయంకూడా పెరుగుతుంది. వారు ప్రొసీజరులో సౌలభ్యం పెంచితే వారు స్థానిక సంస్థలకు ఎంతో సహాయం చేసిన వారవుతారు. స్థానిక సంస్థలకు ఆదాయం పెంచిన వారవుతారు. సెమీ పర్మనెంటు అనగా వృధాఖర్చులు, ఆడంబరాలు తగ్గించి పొదుపుగా హాలు మొదట నిర్మించి, తరువాత హాలు అభివృద్ధిపరుస్తూ పర్మనెంటు చేసుకోవడం. అంతేగాని, సెమీపర్మనెంటు కట్టినవారెవరూ హాలు తీసేసి వెళ్ళిపోరు.

లైసెన్సింగ్ విధానాన్ని సులభతరం చేయడం ద్వారాను, సెమీపర్మనెంటు థియేటర్ల నిర్మాణానికి మార్గాన్ని సుగమంచేయడం ద్వారాను, వినోదపు పన్నుద్వారా ఆదాయం ఎక్కువయ్యేటట్లు చూడడం ద్వారాను ఇప్పుడు వస్తున్న 3 కోట్లకు అదనంగా 50 లక్షల ఆదాయాన్ని సంపాదించవచ్చు. అందువలన అధికారులు, కార్యదర్శులు, జిల్లా అధికారులు, అందరూ చట్టదృష్ట్యాకాక, సాంఘిక దృష్టితోను; అవగాహనతోను, స్థానిక సంస్థల ఆదాయదృష్టితోను పరిశీలించాలి. ఈ దిగువ రాష్ట్రంలో గల హాలు సంఖ్య వేసిన ప్లాను చూస్తే వారు చెయ్యగల అభివృద్ధి, అవసరం తెలుస్తుంది. లోగడ ఫిలిం కమిటీ ఎంక్వయిరీలో ప్రకారం 25 వేలకు ఒక హాలు వుండాలన్నారు. ఇప్పుడు బెంగాల్ ప్రభుత్వం కమిటీ వేసినపుడు 20 వేలకు కూడా హాలు వుంటే చాలదు అన్నారు. అంటే 4 కోట్లు, 34 లక్షల ప్రజలుగల ఆంధ్ర ప్రదేశ్‌లో 2 వేల హాల్సు కావాలి. ఇప్పుడున్నవి 900 మాత్రమే. వారి హయాంలో ఎన్ని హాల్సు వచ్చినవా అని చూడాలి.

## Model plans for a 70'X40' semi permanent cenima hall in A.P.





70′ లేక 80 × 40 అడుగుల సైజు హాలు, బ్లాకు ప్లాను, గ్రౌండ్ ప్లాను, హాలు, ఎలివేషన్, సైడ్ వ్యూ యివ్వబడింది.
సింపుల్ ఎలివేషన్ పరిశుభ్రత సినిమా హాలులకు ముఖ్యం. దానినుండే అందం వస్తుంది.





100లేక 90 × 50 అడుగుల హాలు వివరాలు ఇవ్వబడ్డాయి. ట్రస్సుగాని వంపుగా డిజైను చేసుకొంటే ఎత్తులో 3 అడుగులు కలసివస్తుంది. విజయవాడలో అలంకార్ ఈ పద్ధతి ట్రస్సు వాడబడింది. తలుపులు, మిగతా వివరాలు ఇవ్వబడ్డాయి. పరిశీలనతో ఖర్చులు తగ్గించే పద్ధతులు వివిధ దశలు సూచిస్తోంది.

44




100 × 60 సైజు హాలు, బ్యాకు ప్లాను, సైడ్ ప్లాను, ఎలివేషను ఇవ్వబడింది. క్లాసులలో సీట్లు ప్రేక్షకుల ఆర్థిక స్థోమతనుబట్టి ఉంటుంది.

# MODEL CINEMA BUILDING (SEMI-PERMANENT)




మద్రాసులో నిర్మింపబడిన మొదటి సెమీ పర్మినెంటు హాలు _ వీనినే బెంగాలులో కమ్యూనిటీ హాల్సు అని కూడా అంటారు.

Bci

AOUA103B130

BL

# ఈ పుస్తకం గురించి....

## కళ్యాణమండపాలు

తమిళనాడులోవలె మన ఆంధ్రలోకూడా అందరికీ అందుబాటులో వుండేలా, వివాహాది శుభకార్యాలకు పనికివచ్చే కళ్యాణ వేదికల నిర్మాణావశ్యకత గురించి 'కళ్యాణమండపాలు' అనే ఈ చిన్న పుస్తకంలో శ్రీ కొట్రగడ్డ నరసయ్య సవిస్తరంగా చర్చించారు. ఈ మండపాలను సాంస్కృతిక కేంద్రాలుగాకూడా తీర్చిదిద్దుకొనవచ్చు. ప్లానులు, వాటికయ్యే వ్యయం అంచనాలుకూడా ఇందులో వున్నాయి. ఆయా అధికారులతో దీనికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారసరళిని గూర్చిన భోగట్టాకూడా యిందులో వుంది.

## చిన్న బడ్జెట్ థియేటర్లు

చిత్రాల నిర్మాణం పెరిగినంతగా మన రాష్ట్రంలో థియేటర్ల నిర్మాణం పెరగటంలేదు. పట్టణాలలోనేగాక, గ్రామీణ ప్రాంతాలలో లక్ష రూపాయల వ్యయంతో సెమీ పర్మనెంటు థియేటర్లు ప్రభుత్వం బాంకులు, ప్రయివేటు వ్యక్తుల సహాయంతో నిర్మించినట్లయితే స్థానిక సంస్థలకు హాలువారి ఆదాయంలో మూడవవంతు వినోదపుపన్ను రూపంలో లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ 5 కోట్ల జనాభాకి ప్రస్తుతం 900 సినిమాహాళ్లు కంటె లేవు. మనకు రెండువేల థియేటర్లు కనీసం కావాలి. ఇది చిత్రపరిశ్రమ ప్రగతికి ప్రభుత్వానికికూడా అన్నివిధాలా అవసరమని సహేతుకంగా ఈ రచయిత యీ పుస్తకంలో నిరూపించారు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

# మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA103B130 |
| పుస్తకం పేరు | వ్యాపారదృష్టిలో కళ్యాణమండపాలు చిన్నబడ్జెట్ థియేటర్లు |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 53 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | (i) Bcl |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | kethira |
| పేజీలు విడదీసినది | kethira |
| స్కాన్ చేసినది | CLNage [illegible] |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |